News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 02 | సంచిక :243 | ఖమ్మం | శుక్రవారం, అక్టోబర్ 18, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## హమాస్ అగ్రనేత యాహ్యా సిన్వర్ హతం



- డీఎన్ఏ పరీక్షలు జరిపి ధ్రువీకరించిన ఇజ్రాయెల్
- బుధవారమే ఐడీఎఫ్ దాడిలో మృతి
- హమాస్‌కు భారీ ఎదురుదెబ్బ

జెరూసలెం: గాజా యుద్ధంలో ఇజ్రాయెల్ అతి పెద్ద విజయం సాధించింది. అక్టోబరు 7 దాడుల సూత్రధారి.. హమాస్ మిలిటెంట్ గ్రూపు అధినేత యాహ్యా సిన్వర్‌ను హతమార్చింది.

వివరాలు 2లో..

## ఈ నెల 21 నుంచి దక్షిణ కొరియా పర్యటనకు తెలంగాణ మంత్రులు, ఎమ్మెల్యేలు



- మూసీ పునరుజ్జీవంపై అధ్యయనానికి సియోల్ పర్యటన
- ఈ నెల 21 నుంచి 24వ తేదీ వరకు పర్యటన
- సియోల్ రివర్ ఫ్రంట్ అభివృద్ధిని పరిశీలించనున్న బృందం

వివరాలు 2లో..



## మూసీ సుందరీకరణ కాదు
# పునరుజ్జీవనం

### గత పాలకుల తప్పుడు ప్రచారం
### పేదలకు మంచి జీవితం ఇవ్వడమే
### బ్యూటిఫికేషన్ అంటూ తప్పుదోవ

నగరాన్ని సమాధి చేయాలని చూస్తుండ్రు
6 నెలల పాటు 33 బృందాల స్టడీ చేశాం
నదీ గర్భంలో ఉన్న వారిని గుర్తించినం
వాళ్లకు డబుల్ బెడ్రూం ఇండ్లు, రూ. 25 వేలు ఇస్తున్నం
ప్రపంచ ప్రసిద్ధి చెందిన ఐదు కంపెనీలతో డీపీఆర్
నన్ను బ్లేమ్ చేసినా ఓకే.. చేసేవాడే పెద్ద దోపిడీ దొంగ
మూసీపై చర్చించేందుకు అసెంబ్లీ సెషన్ పెడదాం
శనివారం లోగా మీ సమాధానం చెప్పండి
ప్రతిపక్షాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డెడ్ లైన్

వివరాలు 2లో..

### మూసీ ప్రాజెక్టు అగ్రిమెంట్ విలువ రూ.141 కోట్లు

మూసీ ప్రాజెక్టు లక్షన్నర కోట్ల ప్రాజెక్టు అని ఆరోపణలు చేస్తున్నారని... కానీ ఇది కేవలం రూ.141 కోట్ల అగ్రిమెంట్ అని స్పష్టం చేశారు. లక్షన్నర కోట్లు అని చెప్పి మింగేయడానికి ఇదేమైనా కాళేశ్వరం ప్రాజెక్టా? అని ప్రశ్నించారు. మూసీ నది పరీవాహక ప్రాంతంలో ఉంటున్న వారికి డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తామన్నారు.

### వర్షం వస్తే చెన్నై, బెంగళూరు నగరాలను చూశారా?

మూసీ పరిస్థితి ఇలాగే ఉంటే భవిష్యత్తులో నగరానికి ఇబ్బందులు వస్తాయన్నారు. వర్షం వస్తే చెన్నై, బెంగళూరు నగరాలు ఎలా అవుతున్నాయో ఇప్పటికే మనం చూశామన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు ఖమ్మం, విజయవాడ మునిగిన విషయం గుర్తించాలన్నారు. వయనాడ్ పరిస్థితిని అందరం చూశామన్నారు.

## తెలంగాణలో పెరగనున్న మద్యం ధరలు?

- మద్యం ధరలను పెంచాలని కోరుతున్న బ్రూవరీలు
- మద్యం ధరలు 15 శాతం వరకు పెరిగే అవకాశం
- మద్యంపై రూ.20 నుంచి రూ.150 వరకు పెరిగే అవకాశం




మద్యం ధరల పెంపునకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమైన ట్లుగా మీడియాలో కథనాలు వస్తున్నాయి. మద్యం ధరలు పెంచాలని బ్రూవరీలు... ప్రభుత్వాన్ని కోరుతున్నాయి. ప్రభుత్వం కూడా అందుకు సిద్ధంగా ఉందని తెలుస్తోంది. అదే జరిగితే ధరలు 15 శాతం వరకు పెరిగే అవకాశం కనిపిస్తోంది.సాధారణంగా ప్రభుత్వం ధరలను ప్రతి రెండేళ్లకోసారి పెంచుతుంది. వివిధ రకాల మద్యంపై రూ.20 నుంచి రూ.150 వరకు పెంచాలని బ్రూవరీలు ప్రభుత్వాన్ని కోరాయి. తెలంగాణలోని 6 బ్రూవరీల్లో ప్రతి సంవత్సరం 88 కోట్ల లీటర్ల బీరు ఉత్పత్తి అవుతోంది.ప్రతి సంవత్సరం దసరా పండుగ సమయంలో మద్యం అమ్మకాలు భారీగా పెరుగుతాయి. ఈసారి పది రోజుల వ్యవధిలో రూ.1,100 కోట్లకు పైగా మద్యాన్ని తెలంగాణ మందుబాబులు తాగేశారు. మద్యం అమ్మకాల్లో ఈసారి కూడా హైదరాబాద్ ముందు నిలిచింది. సెప్టెంబర్ 30 వరకు రూ.2,838 కోట్ల మద్యం అమ్మకాలు జరగగా... అక్టోబర్ నెల ప్రారంభం నుంచి 11వ తేదీ వరకు రూ రూ.1,100 కోట్ల విలువైన 10 లక్షల 44 వేల కేసుల మద్యం అమ్మకాలు జరిగాయని ఆబ్కారీ అధికారులు చెబుతున్నారు. 10 రోజుల వ్యవధిలో 17 లక్షల 59 వేల బీర్లు అమ్ముడుపోయినట్లుగా తెలుస్తోంది.

## రేవంత్ రెడ్డి మూర్ఖపు విధానాల వల్ల గాంధీ భవన్ వైపు ఎవరూ చూడటం లేదు

- ముఖ్యమంత్రిని రైతులు తిట్టరాని తిట్లు తిట్టారన్న కేటీఆర్
- ప్రజలు తమ ఇబ్బందులు చెప్పుకోవడానికి బీఆర్ఎస్ భవన్‌కు క్యూ కడుతున్నారని వెల్లడి
- తెలంగాణలో రాజ్యాంగ వ్యతిరేక నిర్ణయాలు జరుగుతున్నాయని ఆగ్రహం



రేవంత్ రెడ్డి మూర్ఖపు విధా నాల వల్ల గాంధీ భవన్ వైపు ఎవరూ చూడటం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెం ట్ కేటీఆర్ విమర్శించారు. బీజేపీ కార్యాలయం వైపు కూడా ఎవరూ వెళ్లడం లేదన్నారు. ప్రతి ఒక్కరూ చలో తెలంగాణ భవన్ అంటూ ఇటువైపే వస్తున్నారని పేర్కొన్నారు. హైడ్రా బాధితులు చాలామంది వచ్చి ఫిర్యాదులు చేస్తున్నారని

వివరాలు 2లో..

## మోదీ కృషితో ప్రబల ఆర్థిక శక్తిగా భారత్

### అంతర్జాతీయ స్థాయిలో ఆయనే మన బ్రాండ్
### చండీగఢ్‌లో ఎన్డీయే సీఎంల సమావేశంలో చంద్రబాబు

అమరావతి: పదేళ్లుగా ప్రధాని మోదీ చేస్తున్న కృషి, చేపట్టిన కార్యక్రమాలతో భారతదేశం ఆర్థికంగా బలమైన శక్తిగా మారుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు కొనియాడారు. కేంద్రం తీసుకొచ్చిన కార్యక్రమాలతో ప్రపంచం లోనే రెండు, మూడు అగ్రశ్రేణి ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా ఎదుగుతోందని ప్రశంసించారు. మోదీ నాయకత్వంపై ప్రజలు మరోసారి విశ్వాసం ఉంచారనేందుకు హరియాణా ఎన్నికల ఫలితాలే నిదర్శనమన్నారు. మహారాష్ట్ర, ఝార ండ్ ఎన్నికల్లోనూ ఎన్డీయే విజయం ఖాయమని చెప్పారు. చండీగఢ్‌లో

వివరాలు 2లో..





తాడేపల్లిలోని వైఎస్సార్ సీపీ కేంద్ర కార్యాలయంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకల్లో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## అమెరికాలో ఐటీ సినర్జీ సదస్సుకు హాజరుకానున్న మంత్రి నారా లోకేశ్



- అమెరికా పర్యటనకు వెళుతున్న మంత్రి లోకేశ్
- ఈ నెల 25న శాన్ ఫ్రాన్సిస్కోలో ఐటీ సదస్సు
- లోకేశ్ వెంట అమెరికా వెళుతున్న ఉన్నతాధికారుల బృందం

వివరాలు 2లో..

## మోసం చేయడంలో రేవంత్ రెడ్డి ఘనుడు




- ఎస్సీ వర్గీకరణ అమలులో ఎందుకు జాప్యం చేస్తున్నారో చెప్పాలని నిలదీత
- మాదిగ, ఉపకులాలు మరో ఉద్యమానికి సిద్ధంగా ఉండాలని పిలుపు
- వర్గీకరణ విషయంలో ముందుంటామని చెప్పారని గుర్తు చేసిన మంద కృష్ణ

వివరాలు 2లో..

## పోడు భూముల విషయంలో అత్యుత్సాహం ప్రదర్శించవద్దు

అటవీ అధికారులకు మంత్రి సీతక్క సూచన



- పోడు భూముల విషయంపై స్పందించిన మంత్రి సీతక్క
- సమస్యల పరిష్కారానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిద్ధంగా ఉందని వెల్లడి
- కులగణనకు సంబంధించి వాస్తవ నివేదికను తయారు చేయాలని అధికారులకు సూచన


వివరాలు 2లో..

## విశాఖలో బెట్టింగ్ యాప్ ముఠా గుట్టు రట్టు

- విశాఖ కేంద్రంగా భారీ ఎత్తున బెట్టింగ్ యాప్ దందా
- ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- వందల సంఖ్యలో డెబిట్ కార్డులు, బ్యాంకు చెక్ బుక్ లు స్వాధీనం
- 10 ల్యాప్ టాప్ లు, 8 డెస్క్ టాప్ లు, ఓ కారు, బైకు స్వాధీనం
- 800 అకౌంట్లతో లావాదేవీలు!

విశాఖ పోలీసులు ఓ బెట్టింగ్ యాప్ దందాను బట్టబయలు చేశారు. ఈ ముఠా విశాఖ కేంద్రంగా బెట్టింగ్ యాప్ సాయంతో కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్టు గుర్తించారు. ఈ వ్యవహారంలో ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వందల సంఖ్యలో డెబిట్ కార్డులు, బ్యాంకు చెక్ బుక్ లను, 10 ల్యాప్ టాప్ లు, 8 డెస్క్ టాప్ లు, ఓ కారు, బైకును

వివరాలు 2లో..



# సుందరీకరణ కాదు.. మూసీ నది పునరుజ్జీవం

మూసీ ప్రాజెక్టు వల్ల తనకేమీ ఆర్థిక ప్రయోజనం లేదని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తానేమీ అందాల మేడలు... అందాల భామల కోసం పని చేయలేదని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మూసీ ప్రాజెక్టు వల్ల తనకు ఏమైనా ఆర్థిక ప్రయోజనం ఉందా? అని ప్రశ్నించారు. ఆదాయాన్ని పెంచాలి... పేదలకు పంచాలనేదే తమ విధానం అన్నారు.ఇందులో తనకు స్వార్థం లేదన్నారు. మూసీ సుందరీకరణ ప్రాజెక్టు కాదని... ప్రక్షాళన అన్నారు. ఈ ప్రాజెక్టు వద్దంటే చెప్పాలని... వదిలేద్దామన్నారు. మూసీ విషం హైదరాబాద్ నగరాన్నే కాదు... నల్గొండనూ మింగుతోందన్నారు. నల్గొండ ప్రజలు ఈ అంశంపై మాట్లాడకుంటే ఎలా? అన్నారు. తనకేదో స్వార్థం ఉన్నట్లు తనను నిందిస్తున్నారని, కానీ తనను విమర్శించేది ఓ దోపిడీ దొంగ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. వాళ్లు తనను తిడితే బాధపడనన్నారు.

**మూసీ ప్రాజెక్టుపై విషం ఎందుకు చిమ్ముతున్నారు?**

గుజరాత్‌లోని సర్దార్ పటేల్ విగ్రహం, హైదరాబాద్ సమతామూర్తి ప్రాజెక్టును చేపట్టింది మెయిన్‌హార్ట్స్ సంస్థనే అని తెలిపారు. అదే సంస్థ మూసీ ప్రాజెక్టు చేపడితే ఎందుకు తప్పు పడుతున్నారని ప్రశ్నించారు. మూసీ ప్రాజెక్టుపై విషం చిమ్మడం ఏమిటని మండిపడ్డారు. తాను కెప్టెన్ వంటి వాడినని... టీమ్ అంతా వద్దంటే తాను ఒక్కడిని ఎలా అడుతానని ప్రశ్నించారు. మీరంతా వద్దంటే తాను ఈ టెండర్ క్యాన్సిల్ చేయడానికి సిద్ధమని వెల్లడించారు.

**జైలుకు పంపిస్తే తిండి వేస్ట్**

నాగోల్ సుందరీకరణ పేరుతో చేసిన దోపిడీ అంతా ఇంతా కాదన్నారు. ఈ అంశంలో వారిని జైలుకు కూడా పంపించవచ్చునని... కానీ జైల్లో తిండి కూడా వేస్ట్ అన్నారు. మూసీ ప్రాజెక్టుపై చిల్లర మాటలు మానుకోవాలని హితవు పలికారు. అధికారం కోల్పోయాక ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని అడ్డుకోవాలని బీఆర్ఎస్ నేతలు చూస్తున్నారని విమర్శించారు. అధికారం ముసుగులో దోచుకున్న బందిపోట్లు దొంగలు వీరు అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

యూట్యూబ్‌తో అధికారం వస్తుందని భావిస్తున్నారని ఎద్దేవా చేశారు. అలాంటి బందిపోటు దొంగలు మూసీని అడ్డుకోవాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ నేతల ఉచ్చులో ప్రజలు పడవద్దని కోరారు.

నగరంలో బఫర్ జోన్‌లో పదివేల ఇళ్లు ఉన్నాయని, వారిని ఎలా ఆదుకోవాలనేదే తమ ఆలోచన అన్నారు. ఈ నగరాన్ని ఏం చేయాలనుకుంటున్నారని ప్రశ్నించారు. మూసీ విషయంలో మనం చరిత్రహీనులుగా మిగిలి పోకూడదన్నారు. మూసీ ప్రక్షాళన కోసం మంచి ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. అందరి సహకారం ఉంటేనే మూసీ ప్రాజెక్టు విషయంలో ముందుకు సాగే అవకాశం ఉంటుందన్నారు.

# మోదీ కృషితో ప్రబల ఆర్థిక శక్తిగా భారత్

- మొదటి పేజి తరువాయి

గురువారం జరిగిన ఎన్డీయే సీఎంల సమావేశంలో వికసిత్ భారత్ –2047పై చర్చలో భాగంగా ఆత్మనిర్భర్ భారత్, పేదరికం లేని సమాజం, మౌలిక సౌకర్యాల కల్పన, రవాణా ఖర్చులు తగ్గించడం, పెద్దఎత్తున ఉద్యోగాల కల్పన, తక్కువ రేటుకే విద్యుత్తు, నైపుణ్యమున్న మానవ వనరులు, నదుల అనుసంధానం, జనాభా నిర్వహణ, సాంకేతికత సమ్మేళనం తదితర అంశాలపై చంద్రబాబు మాట్లాడారు. 'దృఢమైన నిర్ణయాలు, సుపరిపాలన, మంచి రాజకీయాలు, ప్రత్యేక ఆకర్షణ, కమ్యూనికేషన్ తదితర అంశాలే మోదీని విజయవంతమైన నేతగా నిలిపాయి. ఎంతో మంది ప్రధానులు వచ్చినా.. ప్రపంచంలో భారతదేశాన్ని ఇంతగా బ్రాండ్ చేసింది మోదీయే. గుజరాత్ ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి మోదీ ఏ ఎన్నికల్లోనూ ఓడిపోలేదు. ప్రజలతో ఆయనకున్న అనుబంధం, ఆకాంక్షలను ఇది తెలియజేస్తుంది' అని కొనియాడారు. 'కెప్టెన్‌గా మోదీ తన ఆలోచనతో వికసిత్ భారత్ 2047 దిశగా దేశాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు. అందరం ఆయనకు మద్దతుగా నిలబడదాం.. ఆయన్ను స్ఫూర్తిగా తీసుకుని అడుగులు వేద్దాం' అని చంద్రబాబు పిలుపునిచ్చారు.

**లాజిస్టిక్ ఖర్చులు 14% తగ్గించుకోవచ్చు**

ఓడరేవులు, విమానాశ్రయాలు, లాజిస్టిక్ పార్కులు, అంతర్గత జలమార్గాలు, రైల్వేలు, ఫ్రైట్ కారిడార్లు, ఎక్స్‌ప్రెస్ వేలు తదితర రంగాల్లో ప్రైవేటు భాగస్వామ్యంతో వేగవంతమైన ఫలితాలు సాధించొచ్చని చంద్రబాబు చెప్పారు. నాణ్యమైన మౌలిక సౌకర్యాల కల్పన ద్వారా లాజిస్టిక్ ఖర్చులను 14% తగ్గించుకోవచ్చన్నారు. మనకున్న పునరుత్పాదక ఇంధన వనరులకు సాంకేతికతను జోడిస్తే ఇంధన రంగంలో అద్భుతాలు సృష్టించవచ్చు. తద్వారా చమురు దిగుమతులపై ఆధారపడాల్సిన అవసరం ఉండదు. డేటా ఎనలిటిక్స్, ఏఐ, రోబోటిక్స్ వాడకం ద్వారా రోగనిర్ధారణ, ఆరోగ్య సేవల ఖర్చును భారీగా తగ్గించవచ్చు. ప్రపంచస్థాయి మౌలిక సౌకర్యాల కల్పన లక్ష్యంగా ప్రభుత్వాలు పనిచేయాలి' అని చంద్రబాబు సూచించారు.

# హమాస్ అగ్రనేత యాహ్యా సిన్వర్ హతం

- మొదటి పేజి తరువాయి

ఈ విషయాన్ని గురువారం ఇజ్రాయెల్ విదేశాంగమంత్రి కాంట్జ్ ధ్రువీకరించారు. "ఇది ఇజ్రాయెల్‌కు సైనికంగా, నైతికంగా ఘనవిజయం. ఇరాన్ నేతృత్వంలో రాడికల్ ఇస్లాం దుష్టశక్తులకు వ్యతిరేకంగా స్వేచ్ఛా ప్రపంచం సాధించిన విజయమిది. సిన్వర్ ఏరివేతతో తక్షణ కాల్పుల విరమణకు, బందీల విడుదలకు మార్గం సుగమం కానుంది" అని ఆయన పేర్కొన్నారు. సిన్వర్‌ను హతమార్చి, లెక్కను సరిచేశామని.. అయితే యుద్ధం మాత్రం ఆగదని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ప్రకటించారు. బందీలను సురక్షితంగా తీసుకురావడమే తమ ధ్యేయమని తెలిపారు. ఇక ఎంత మాత్రం గాజాను హమాస్ నియంత్రించలేదని అన్నారు. తమ నాయకుడి మరణంపై హమాస్ ఇంకా స్పందించలేదు. అయితే కీలక నేతలంతా హతమైన వేళ.. సిన్వర్ మృతి హమాస్‌కు భారీ దెబ్బగానే విశ్లేషకులు భావిస్తున్నారు. దక్షిణ గాజాలో బుధవారం ముగ్గురు హమాస్ మిలిటెంట్లను ఇజ్రాయెల్ సైన్యం (ఐడీఎఫ్) హతమార్చింది. ఇందులో ఓ వ్యక్తికి సిన్వర్ పోలికలు ఉన్నాయని గుర్తించిన ఐడీఎఫ్... డీఎన్ఏ, దంత నమూనాలను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపి హమాస్ నేత మరణాన్ని ధ్రువీకరించుకుంది. గాజా యుద్ధానికి కారణమైన అక్టోబరు 7 మారణహోమానికి సూత్రధారి సిన్వరేనని తొలి నుంచి ఇజ్రాయెల్ బలంగా విశ్వసిస్తోంది. గతేడాది

ఇజ్రాయెల్ సరిహద్దులపై హమాస్ జరిపిన దాడిలో 1200 మంది మృతి చెందారు. 250 మందిని బందీలుగా గాజాకు తీసుకువెళ్లింది. ఇంకా హమాస్ దగ్గర 100 మంది బందీలు ఉన్నారు. ఈ నేపథ్యంలోనే ఏడాదిగా సిన్వర్ కోసం గాజా సొరంగాల్లో ఐడీఎఫ్ వేట కొనసాగిస్తోంది. కొన్ని సార్లు దొరికినట్లే దొరికి తప్పించుకున్నాడని పలుమార్లు పేర్కొంది. తనను ఇజ్రాయెల్ హతమార్చకుండా బందీల మధ్య సిన్వర్ తలదాచుకుంటున్నట్లు అమెరికా నిఘా వర్గాలు కూడా ఇటీవల పేర్కొన్నాయి. అయితే బుధవారం తాము నిర్వహించిన దాడిలో మృతి చెందిన ముగ్గురు ఉగ్రవాదులు.. బందీల మధ్యలో లేరని ఐడీఎఫ్ వివరణ ఇచ్చింది. బందీలకు ఎలాంటి హాని జరగలేదని పేర్కొంది. హమాస్ అగ్రనేత మృతికి సంబంధించిన సమాచారాన్ని అమెరికా అధ్యక్షుడు బైడెన్‌తో ఇజ్రాయెల్ పంచుకుంది.

**శత్రువులంతా అంతమైనట్లే!**

గాజాపై యుద్ధం ప్రారంభించినప్పుడే.. హమాస్ అగ్రనేతలందరినీ హతమారుస్తామని ఇజ్రాయెల్ ప్రతిజ్ఞ చేసింది. ఒకొక్కరిని వేటాడుతూ వచ్చింది. హమాస్ రాజకీయ వ్యవహారాల అధిపతి ఇస్మాయెల్ హనియెను ఇటీవల టెహ్రాన్‌లో హతమార్చింది.

మరో నేత మహమ్మద్ డెయిఫ్‌నూ మట్టుబెట్టింది. కొన్ని నెలలుగా గాజాపై చేస్తున్న దాడుల్లో దాదాపు కీలక కమాండర్లందరినీ చంపేసింది. ఇటీవల బీరుట్‌లోని హెజ్‌బొల్లా కార్యాలయంపై వైమానిక దాడులు నిర్వహించి...ఆ సంస్థ అధినేత నస్రల్లాను హతమార్చి కలకలమే సృష్టించింది. ఇప్పుడు సిన్వర్ మృతితో శత్రుశేషం దాదాపు పూర్తయినట్లే. మరోవైపు ఉత్తరగాజాలో గురువారం అబూ హుస్సేన్ పాఠశాలపై ఇజ్రాయెల్ నిర్వహించిన దాడుల్లో 15 మంది చనిపోయారు. ఇందులో ఐదుగురు చిన్నారులు ఉన్నారు.

# జీవితంలో మనిషి ఎలా ఉండాలో రామాయణం లో చూపిన ఆదికవి వాల్మీకి మహర్షి

- మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి
- వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి





**పుట్టపర్తి/అనంతపురం,అక్టోబర్ 17,** పుట్టపర్తి నియోజకవర్గ పరిధిలోని కొత్తచెరువు మండల కేంద్రంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి హాజరయ్యారు. వాల్మీకి మహర్షి విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా వాల్మీకి సంఘ సభ్యులు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పాల్గొన్నారు. అంతకు ముందు కొడవగానిపల్లి లో వాల్మీకి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అందరికీ స్వీట్స్ పంచి పెట్టారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగ నిర్వహిస్తామని యువనేత నారా లోకేష్ గత పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ రోజు రాష్ట్రవ్యాప్తంగా ఒక పండుగ ఉత్సవంలా వాల్మీకి జయంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని పేర్కొన్నారు,వాల్మీకి రామాయణాన్ని రచించిన ఆదికవి వాల్మీకి మహర్షి అన్నారు. ఒక భార్య ఎలా ఉండాలో సీతాదేవి రాముని చరిత్ర రామాయణంలో రచించిన అద్భుతమైన కవి అన్నారు అన్నదమ్ములు ఎలా ఉండాలో రామ్ లక్ష్మణులు మెలిగిన తీరును రామాయణంలో ప్రస్తావించారు .అదేవిధంగా నమ్మకస్తుడిగా ,విశ్వాస ప పాత్రుడిగా హనుమంతుడు రాముడు అనుబంధాన్ని రామాయణంలో చూపించారు. ఒక దుర్మార్గుడు రావణాసురుడు అప్పట్లో వ్యవహరించిన అనుబంధం పై ఎంతో చాకచక్యంగా రామాయణంలో మానవీయ కథనాలను ప్రపంచానికి అందించిన ఆదికవి వాల్మీకి మహర్షి అని కొనియడారు. వాల్మీకి మహర్షికి ఎవరు సాటిలేరని అభివర్ణించారు. స్థానిక వాల్మీకి నాయకులు టిడిపి బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు. అదేవిధంగా అనంతపురం లో ఎమ్మెల్యే పల్లే సింధూర రెడ్డి వాల్మీకి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

**బుక్క పట్నం మండల కేంద్రంలో**

రామాలయం లో ఉన్న వాల్మీకి మహర్షి విగ్రహానికి పూలమాలవేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వాల్మీకి నాయకులు స్థానిక టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



**అనంతపురం పెద్దాస్పత్రిలో వాల్మీకి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావు, ఆర్.ఎం.ఓలు డాక్టర్ పద్మజ, డాక్టర్ హేమలత.జి.**

# పోడు భూముల విషయంలో అత్యుత్సాహం ప్రదర్శించవద్దు

పోడు భూముల విషయంలో అటవీ అధి కారులు అత్యుత్సాహం ప్రదర్శించవద్దని మంత్రి సీతక్క సూచించారు. కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో ఆమె మా ట్లాడుతూ... ఆదివాసీలకు ఆత్మగౌరవం, అస్తిత్వాన్ని కల్పించిన పోరాటయోధుడు కొమురం భీమ్ అన్నారు. ఆయన లేకపోతే తన ఉనికి లేదన్నారు. ఆయన పోరాట స్ఫూర్తితోనే తెలంగాణ సాధించుకున్నామన్నారు.సమస్యల పరిష్కారానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. లక్షా అరవై వేల ఎకరాల పోడు భూములకు పట్టాలు ఇచ్చామన్నారు. పోడు భూముల విషయంలో అధికారులు అత్యుత్సాహం ప్రదర్శించవద్దని సూచించారు. గిరిజనులకు అన్ని విషయాల్లో అవగాహన కల్పించాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి త్వరలో జోడేఘాట్‌కు వస్తారన్నారు. అటవీ ప్రాంతంలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.కులగణన జరుగుతోందని... అధికారులకు అందరూ సమాచారం ఇవ్వాలని సూచించారు. నాయక్ పోడు తెగలు మైదాన ప్రాంతాల్లో ఉన్నారని, కాబట్టి అధికారులు వాస్తవ నివేదికను తయారు చేయాలని సూచించారు. ఆదివాసీ చట్టాలను తీసుకు వచ్చిన ఘనత కాంగ్రెస్‌దే అన్నారు. సమస్యల పరిష్కారానికి శాంతియుతంగా ముందుకు వెళతామన్నారు.

# రేవంత్ రెడ్డి మూర్ఖపు విధానాల వల్ల గాంధీ భవన్ వైపు ఎవరూ చూడటం లేదు

- మొదటి పేజి తరువాయి

తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో రాజ్యాంగ వ్యతిరేక నిర్ణయాలు జరుగుతున్నాయని విమర్శించారు.చిట్టినాయుడి పాలనలో ప్రతి ఒక్కరూ బాధపడుతున్నారని సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి అన్నారు. ముఖ్యమంత్రిని రైతులు తిట్టరాని తిట్లు తిడుతున్నారని, ఆడబిడ్డల పెళ్లిళ్లకు తులం బంగారం ఇవ్వలేదని, బతుకమ్మ చీర ఇవ్వలేదని, రైతుబంధు, రైతు భరోసా లేదని విమర్శించారు. రేవంత్ రెడ్డి లోపభూయిష్ట విధానాలతో విద్యార్థులు కూడా ఇబ్బంది పడుతున్నారన్నారు.

తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ విద్యార్థి విభాగం ప్రతినిధులతో సమావేశం సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ... పరీక్షలు రాస్తామో... రాయమో కూడా తెలియని పరిస్థితుల్లో విద్యార్థులు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు తమ ఇబ్బందులు చెప్పుకోవడానికి బీఆర్ఎస్ భవన్‌కు వరుస కడుతున్నారన్నారు. ఇండ్లు కూల్చేస్తున్నారని కొందరు, వేతనాలు రావడం లేదని ఇంకొందరు... ఇలా ఏ కష్టం వచ్చినా తమ కార్యాలయానికే వస్తున్నారని తెలిపారు.దశాబ్దాల పాటు కొట్లాడితే... ఎన్నో ప్రాణత్యాగాలతో తెలంగాణ వచ్చిందని కేటీఆర్ గుర్తు చేశారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో నీళ్లు, నియామకాలు, నిధుల నినాదంతోనే పని చేశామని, నీళ్ల విషయంలో కేసీఆర్ ప్రభుత్వం సంపూర్ణ విజయం సాధించిందని తెలిపారు. దశాబ్దాల కాలం నాటి తాగునీటి సమస్యను పరిష్కరించామన్నారు. తలసరి ఆదాయంలో 2014లో 14వ స్థానంలో ఉన్న తెలంగాణ పదేళ్ల కేసీఆర్ పాలనలో మొదటి స్థానానికి వచ్చిందన్నారు.

# మోసం చేయడంలో రేవంత్ రెడ్డి ఘనుడు

నమ్మించడంలో... మోసం చేయడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్ద ఘనుడని ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ మండిపడ్డారు. ఎస్సీ వర్గీకరణ అమలులో ఎందుకు జాప్యం చేస్తున్నారో చెప్పాలని నిలదీశారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... మాదిగ, ఉపకులాలు మరో ఉద్యమానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.సుప్రీం కోర్టు తీర్పు మేరకు ఎస్సీ వర్గీకరణను అమలు చేసే విషయంలో రాష్ట్రం ముందుంటుందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారని గుర్తు చేశారు. కానీ అమలు విషయంలో జాప్యం చేస్తున్నారని ఆరోపించారు. వర్గీకరణపై ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని మంద కృష్ణ డిమాండ్ చేశారు. వర్గీకరణ అమలులో పంజాబ్, తమిళనాడు మొదటి వరుసలో నిలిచాయని ప్రశంసించారు. అందరికంటే ముందే అమలు చేస్తామన్న రేవంత్ రెడ్డి మాత్రం పక్కన పెట్టేశారన్నారు.

## విశాఖలో బెట్టింగ్ యాప్

# ముఠా గుట్టు రట్టు

- మొదటి పేజి తరువాయి

పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దీనిపై విశాఖ పోలీస్ కమిషనర్ వివరాలు తెలిపారు. అహ్మదాబాద్ నుంచి వచ్చిన సమాచారంతో విచారణ జరిపామని వెల్లడించారు. సైబర్ నేరస్తులకు చైనాతో సంబంధాలున్నాయని, రకరకాల పేర్లతో బెట్టింగ్ యాప్ లు నిర్వహిస్తున్నారని తెలిపారు.

ఆర్బీఐ అనుమతి లేకుండానే బెట్టింగ్ యాప్ నిర్వహిస్తున్నారని, బెట్టింగ్ యాప్ సొమ్మును చైనా, తైవాన్ దేశాలకు పంపిస్తున్నారని సీపీ వివరించారు. దాదాపు 800 ఖాతాలతో వీరు లావాదేవీలు నిర్వహిస్తున్నారని తెలిపారు.

# అమెరికాలో ఐటీ సినర్జీ సదస్సుకు హాజరుకానున్న మంత్రి నారా లోకేశ్

ఏపీ ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్య శాఖ మంత్రి నారా లోకేశ్ అమెరికా పర్యటనకు వెళుతున్నారు. ఈ నెల 25న శాన్ ఫ్రాన్సిస్కో నగరంలో జరిగే ఐటీ సినర్జీ కాన్ఫరెన్స్ కు లోకేశ్ హాజరుకానున్నారు. అమెరికా పర్యటనకు మంత్రి లోకేశ్ వెంట ముఖ్యమంత్రి అదనపు కార్యదర్శి కార్తికేయ మిశ్రా, ఏపీఈడీబీ సీఈవో సాయికాంత్ వర్మ కూడా వెళుతున్నారు. లోకేశ్ బృందం ఏపీకి తిరిగొచ్చే వరకు ఏపీఈడీబీ సీఈవోగా సాధారణ పరిపాలన శాఖ కార్యదర్శికి బాధ్యతలు అప్పగించారు.

# ఈ నెల 21 నుంచి దక్షిణ కొరియా పర్యటనకు తెలంగాణ మంత్రులు, ఎమ్మెల్యేలు

మూసీ పునరుజ్జీవంపై అధ్యయనానికి తెలంగాణ మంత్రులు, ఎమ్మెల్యేలు త్వరలో దక్షిణ కొరియా రాజధాని సియోల్‌లో పర్యటించనున్నారు. ఈ నెల 21 నుంచి 24 వరకు వారు సియోల్‌లో పర్యటిస్తారు. మంత్రులు, ఎమ్మెల్యేలతో పాటు అధికారులు కూడా పర్యటించనున్నారు. సియోల్‌లో రివర్ ఫ్రంట్ అభివృద్ధిని క్షేత్రస్థాయిలో పరిశీలించనున్నారు.ఈ పర్యటనకు మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్, 12 మంది ఎమ్మెల్యేలు, మూసీ రివర్ ఫ్రంట్ ఎండీ దానకిశోర్‌తో పాటు మరో ఆరుగురు అధికారులు కూడా వెళ్లనున్నారు.

## శెట్టిపాలెం గ్రామానికి కీడు వచ్చిందంటూ.తరలిన గ్రామ ప్రజలు మొత్తం



నల్గొండ జిల్లా వేములపల్లి మండలం సెట్టిపాలెం గ్రామపంచాయతీ పరిధిలో గత కొన్ని రోజుల నుండి గ్రామంలోని ప్రజలు కొంతమంది అనారోగ్యానం చేత, మరి కొంతమంది రోడ్డు ప్రమాదంలో, ఇంకొకరు వయసు అయిపోవడంతో ఇలా ఏదో ఒక రూపంలో గ్రామంలోని ప్రజలు చనిపోతూ ఉండడంతో భయాందోళనకు గురవుతున్న గ్రామంలోని ప్రజలు పలుమార్లు ఊరి పెద్ద మనుషుల దృష్టికి తీసుకు వెళ్లడంతో దీనిపై ఆలోచించిన ఊరి పెద్దలు గత ఐదు రోజుల క్రితం ఊరికి కీడు దాపరించడంతో ఇలా గ్రామంలోని ప్రజలు ఒక్కొక్కరు చనిపోతున్నారని గ్రామంలోని ప్రజలు గురువారం రోజున ప్రతి ఒక్కరూ ఉదయాన్నే పొద్దుపొడవకముందే నిద్రలేచినదే తడువు ఆరుబయట కలాపి చల్లకుండా,పొయ్యి ముట్టించకుండా అందరు కూడా తన పంట పొలాల దగ్గరికి కానీ మరియు ఊరి పొలిమేర అవతల కానీ తరలివెళ్లి అక్కడే వంట వార్పు చేసుకొని తిని రావాలని పెద్ద మనుషులు నిర్ణయించి గ్రామంలో టంక వేయించడంతో గురువారం ఉదయాన్నే ప్రజలు మొత్తం ఊరి అవతలికి తరలి వెళ్లారు. కొంతమంది గ్రామ ప్రజలు కీడు లేదు ఏమి లేదని కొట్టిపారేస్తుండడం గమనార్హం

## ప్రజా ప్రతినిధి జర్నలిస్టును పరామర్శించిన, దుబ్బాక కాంగ్రెస్ ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి



**అక్టోబర్ 17 (సీ కే న్యూస్) చేగుంట:** మెదక్ జిల్లా చేగుంట మండల్ చందయిపేట గ్రామ నివాసి విజయక్రాంతి జర్నలిస్ట్ గతకొన్ని రోజులుగ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని వారిని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి, మరియు,

పి ఏ సి ఎస్. మాజీ చైర్మన్ వెంగళ్ రావు,కలిసి వారిని పమర్శించారు మరియు శ్రీఆంజనేయ స్వామిని, దర్శించుకోనారు, ఈ కార్యక్రమంలో చేగుంట మండల్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్. వడ్ల నవీన్. మండల్ జనరల్ సెక్రెటరీ కొండి శ్రీనివాస్, బిసి అధ్యక్షుడు అన్నం ఆంజనేయులు, ఎస్సీసెల్ అధ్యక్షుడు స్టాలిన్ నర్సింలు, నదిమ్, మెదక్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు గోవర్ధన్, అంచనూరి రాజేష్, సుధాకర్, శ్రీధర్ రెడ్డి, శ్రీను, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు

## చేగుంట మండల్, గ్రామలలో ఐకేపి సెంటర్లు ప్రారంభించిన, దుబ్బాక ఎమ్మెల్యే



**అక్టోబర్ 17(సీ కే న్యూస్) చేగుంట :** దుబ్బాక నియోజకవర్గం మెదక్ జిల్లా చేగుంట మండలంలోని వడియారం , మక్కరాజుపేట్, చందాయిపేట్ గ్రామలలో ఐకెపి, పి ఎ సి ఎస్ ల ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన దుబ్బాక ఎమ్మెల్యే గౌరవనీయులు కొత్త ప్రభాకర్ రెడ్డి . రైతులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా. సంచులు కానీ, కవర్లు,లారీలు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో చేగుంట మండల తహసీల్దార్ సత్యనారాయణ, ఆర్ఐ నర్సింగ్ యాదవ్, మాజీ జెడ్పిటిసి మోదం శ్రీనివాస్, చేగుంట మాజీ సర్పంచ్ మంచి కట్ల శ్రీనివాస్, చేగుంట మండల బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నారాయణరెడ్డి, డిష్ రాజు, వడియారం బి ఆర్ఎస్ నాయకులు సుభాష్ రెడ్డి,డాక్టర్ రమేష్, వడియారం టిఆర్ఎస్ ప్రెసిడెంట్ స్వామి యాదవ్, సాకలి శంకర్ అనిల్ యాదవ్, మీర్ గయాసోద్దీన్ ఏపీఎం లక్ష్మీనరసమ్మ,

# వలిగొండ చెరువులో ఉచిత చేప పిల్లలను విడుదల చేసి నా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.

● రైతులతో సమావేశమైన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు అక్టోబర్ 17.** యాదాద్రి భువనగిరి జిల్లా లోని .బీబీనగర్ . మరియు.వలిగొండ మండలం పెద్ద చెరువులో మత్స్యకారుల అభివృద్ధికై తెలంగాణ ప్రభుత్వం అందజేస్తున్న ఉచిత చేప పిల్లలను. ఎమ్మెల్యే కు%శీ%బం అనిల్ కుమార్ రెడ్డి . చేప పిల్లలను విడుదల చేసినారు. తదనంతరం రైతులతో మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో ఔటర్ రింగ్ రోడ్ గురించి మూసీ నది ప్రక్షాళన గురించి. సాయి గణేష్ ఫంక్షన్ హాల్ లో సమావేశం నిర్వహించినారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫిషరీ స్ మత్స్య కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్. వలిగొండ మత్స్యశాఖ అధ్యక్షులు సతీష్ మరియు శాఖ కమిటీ సభ్యులు.మాజీ ఎంపీపీ నూతి రామేషురాజు .మాజీ జడ్పీటీసీ వాకిటి పద్మ అనంతరెడ్డి.మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి. పట్టణ అధ్యక్షులు కనకల కిష్టయ్య మండల నాయకులు గరిసే రవి కాసుల వెంకన్న. బత్తిని లింగయ్య బద్దం సంజీవరెడ్డి జక్కజంగారెడ్డి మామిడి సత్తిరెడ్డి పలుసం సతీష్ బాతారాజు నరసింహ బెలిదే నాగేశ్వర్ బోల్ల శ్రీను. నరేష్ రెడ్డి. భీమ్లా నాయక్. తుమ్మల శ్రీను. కొండూరు భాస్కర్. ఎమ్మె లింగస్వామి మరియు కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వర్ధంతి రోజు కూడా ప్రారంభానికి నోచుకుని కొమరం భీం విగ్రహం!!



**సి కె న్యూస్ ప్రతినిధి:** కొన్ని సంవత్సరాల క్రితం రోడ్డు వెడల్పు లో భాగంగా తొలగించిన కొమరం భీం విగ్రహం తిరిగి రెండు నెలల క్రితమే ఏర్పాటు చేశారు.(శిలాఫలకంతో) కానీ ఇప్పటివరకు ప్రారంభానికి మాత్రం నోచుకోలేదు. గిరి పుత్రుడు (ఆదివాసి) పోరాట యోధుడు, అమరుడు కొమరం భీం వర్ధంతి అయినప్పటికీ స్థాపించిన విగ్రహం ప్రారంభానికి మాత్రం నోచుకోలేదు. ఇది కేవలం కొమరం భీం విగ్రహానికే కాదు. పోరాట స్ఫూర్తికి జరిగిన అవమానం. గిరిజన జిల్లా, గిరిజన నియోజకవర్గం అయిన మహబూబాబాద్ లో ఒక గిరిజన నాయకుడిని గౌరవించు కోలేని స్థితిలో స్థానిక యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు ఉన్నారన్నది కంటికి కనిపించే వాస్తవం. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో స్ఫూర్తిని రగిలించిన ఆదివాసీ నాయకున్ని గౌరవించుకోలేని స్థితిలో, స్మరించుకోలేని స్థితిలో, స్థానిక అధికార యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు ఉండటం అన్నది మానుకోట పట్టణం మరియు జిల్లా ప్రజలు అంగీకరించలేని విషయంగా చర్చించుకుంటున్నారు.

కొమరం భీం విగ్రహంతో పాటు స్వామి వివేకానంద విగ్రహం కూడా ఆనాడు రోడ్డు వెడల్పులో భాగంగా తొలగించారు. ఇప్పటికైనా బాధ్యతాయుతంగా జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే స్పందించి, కొమరం భీం విగ్రహాన్ని ప్రారంభించవలసిందిగా, ఆదివాసి నాయకుని చరిత్రను గౌరవించవలసిందిగా ఎం.డి ఫరీద్ మహబూబాబాద్ 27వ వార్డ్ కౌన్సిలర్

మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అభిలాషించారు.

## కొందుర్గు మండల కేంద్రంలో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు





**సి కే న్యూస్ షాద్ నగర్ : అక్టోబర్ 17:** షాద్ నగర్ నియోజకవర్గం కొందుర్గు మండల కేంద్రం లో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు. కార్యక్రమం లో పాల్గొన్న వాల్మీకి సంగం అధ్యక్షులు లొద్దిల శ్రీశైలం, మాజీ అధ్యక్షులు లొద్దిల నర్సింలు,కొందుర్గు మండల వివిధ పార్టీ ల సీనియర్ నాయకులు బోయ శంకర్,జి బి కృష్ణ.

( కొందుర్గు మండల యువ నాయకుడు బోయ ప్రశాంత్) వివిధ పార్టీలనాయకులు వీరయ్య,అశోక్,యాదయ్య, అంజయ్య,శ్రీను,రమేష్,రామచంద్రయ్య, నర్సింలు శ్రీశైలం, మల్లేష్,బిక్షపతి.కొందుర్గు గ్రామ వాల్మీకి సంగం యువకులు తదితరులు కొందుర్గు మండల యువ నాయకుడు బోయ ప్రశాంత్ మరియు వివిధ పార్టీల నాయకులు కార్యక్రమంలో ఆ మహనీయుని జన్మదిన సందర్భంగా (బోయ ప్రశాంత్) మాట్లాడుతూ మహర్షి వాల్మీకి వాల్మీకి దైవాంశ సంభూతుడు అని రచయిత అనే పదానికి మహర్షి సృష్టికర్త అని వారు సాక్షాత్తు శ్రీ రామ చంద్రుడి యొక్క లవకుశల గురువు అని మాట్లాడుతూ యువకులు వాల్మీకి యొక్క అడుగుజాడలో నడవాలని ఆయనను స్ఫూర్తిగా తీసుకోని యువకులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని మాట్లాడుతూ....గతంలో వివిధ రాజకీయ పార్టీల పెద్దలు వాల్మీకి (బోయ) లను (ఎస్ టి )జాబితాలో చేరుస్తామని చెప్పి ఇంత వరకు ఆ యొక్క అంశం పైన ఎలాంటి పరిష్కారం రాలేదని వాల్మీకి (బోయ) లను (ఎస్ టి)జాబితాలో చేర్చాలని. చేర్చని యెడల వాల్మీకులం అంతా ఒకటై సంగటితంగా ఉద్యమం చేస్తామని చెప్పడం జరిగింది.

## కార్డన్ సెర్చ్ నిర్వహించిన పోలీసులు




**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి అక్టోబర్ 17,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గురువారం ఇల్లందు మండలం రాజీవ్ నగర్ కాలనీ ఇల్లందు డిఎస్పి ఆధ్వర్యంలో సిఐ బత్తులసత్యనారాయణ కార్డెన్ సెర్చ్ నిర్వహించడం జరిగింది.ఈ వాహనాలు తనిఖీలుభాగంగా పత్రాలు మరియు ఇన్సూరెన్స్ లైసెన్స్ లేని 24 వాహనాలు తనిఖీలు చేసి స్వాధీనం చేసుకోవడం జరిగింది.అనంతరం డిఎస్పి చంద్ర బాను మాట్లాడుతూ..రాజీవ్ నగర్ నివాసులకు కొత్త చట్టాలు గురించి అవగాహన కల్పించడం జరిగింది.ఎవరైనా కొత్తవారు మీ ఊరికి వచ్చినట్లయితే వారి వివరాలు గురించి తెలుసుకోవటం లేదా పోలీస్ వారికి సమాచారం ఇవ్వడం చేయాలని అదేవిధంగా అపరిచితులు దొంగతనాలు చేసిన బైక్ లను అమ్మడం లేదా కుదవబెట్టే ప్రయత్నం చేస్తూ ఉంటారు.అలాంటి వారి గురించి సమాచారం ఇవ్వాలని మరియు మీరు హైవే పక్కనే నివసిస్తున్నారు కాబట్టి జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అదేవిదంగా ప్రతి ఒక్కరు లైసెన్స్ మరియు ఇన్సూరెన్స్ బండి డాక్యుమెంట్స్ కలిగి ఉండాలని తెలియజేశారు.సైబర్ నేరాల గురించి మరి మాదకద్రవ్యాల గంజా గుట్కా,పాన్ మసాలాలు, ఎవరైనా అమ్మిన,సేవించిన పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని ఎవరు కూడా మత్తు పదార్థాలు సేవించరాదని వారి జీవితాలు నాశనం చేసుకోవద్దని ఎవరైనా దొరికినచో కఠిన శిక్షలు ఉంటాయని కొత్త చట్టాల ప్రకారంగా శిక్షలు 20 సంవత్సరాలు పైబడి ఉంటాయని ఎవరు ఇటువంటి వాటికి బానిసలు కావద్దని దూరంగా ఉండాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు పోలీసులు, ఎస్ హెచ్ఓ బత్తుల సత్యనారాయణ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## ప్రభుత్వ ఆసుపత్రి లో వాటర్ డిస్పెన్సరీ బహుకరించిన, పరంజ్యోతి



**అక్టోబర్ 17 (సీకే న్యూస్) చేగుంట:** చేగుంట మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వాటర్ డిస్పెన్సరీని అయిత పరంజ్యోతి అందజేశారు. గురువారం రోజున చేగుంట లోని ప్రభుత్వ ఆస్పత్రికి వచ్చే రోగులకు మరియు సిబ్బందికి ప్రజలకు, ఇబ్బంది కలగకుండా త్రాగే నీళ్లు, వేడి మరియు నార్మల్, కూల్ వాటర్ డిస్పెన్సరీని అయిత పరంజ్యోతి అందజేశారు. ఈ కార్యక్రమంలో దాత, అయిత పరంజ్యోతి తో పాటు ప్రభుత్వ డాక్టర్ అనిల్ కుమార్, రాజేష్,అనిత, ఏఎన్ఎంలు , సిబ్బంది, నాయకులు జూకంటి రాజా గౌడ్,సాకలి శంకర్, హౌస్ల కృష్ణ, గాండ్ల శీను, కాసం శంకర్, సంద్రుగు నర్సింలు, సంద్రుగు రాములు తదితరులు పాల్గొన్నారు.

## మాడ లోన్ జాడ ఎక్కడ.. ??

● ఎస్టి కార్పొరేషన్ నిధులు ఎక్కడ ???..

● లంబాడీల ఐక్యవేదిక జడ్చర్ల అసెంబ్లీ ఇన్చార్జి కేతావత్ రాజారాం నాయక్ డిమాండ్.





**(సీకే న్యూస్)** ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు గత కాంగ్రెస్ కాలంలోనే పీవీ నరసింహారావు ఫ్లైఓవర్ నిర్మించారు.ఏసీ ఎస్టీలకు ప్రత్యేక నిధులు ఎటుపాయే ? మాడ లోన్ నిరుద్యోగులకు ఉపాధి కల్పన, మరియు అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు ఎక్కడికి మళ్ళించారు.స్థానిక ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సమాధానం ఇవ్వాలి. మరియు వార్షిక బడ్జెట్లో ఎస్సీ ఎస్టీలకు ప్రత్యేక నిధులు కేటాయించారు అని గొప్పలు చెప్పుకోవడం. స్థానిక ఎమ్మెల్యే మరియు మండల డెవలప్మెంట్ అధికారులు స్పందించి గ్రామాలలో తండాలలో అర్హత కలిగిన యువకులకు ప్రోత్సాహం అందించాలని డిమాండ్ చేశారు. లేనియెడల జడ్చర్ల నియోజకవర్గం నుండి గిరిజన జాతి,లంబాడి జాతి సోదరుల మరియు లంబాడి జాతి వివిధ సంఘాల సమక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు చేపడతామని విలేకరుల సమావేశంలో తెలిపారు.ఈసారి కూడా ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు పీవీ నరసింహారావు ఫ్లైఓవర్ నిర్మించినట్లు ఇంకా ఏదైనా ఫ్లైఓవర్ నిర్మిస్తారా. జాతి ఉపయోగం కోసం కేటాయిస్తారా అని రాజారాం నాయక్ కాంగ్రెస్ ప్రభుత్వం పై డిమాండ్ చేశారు.

## శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో హెల్తీ ఇండియా కార్యక్రమం

విద్యార్థిని విద్యార్థులకు ఉచ్ఛిత ఐ చెకప్



**సి కె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:** తెలంగాణ శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో హెల్తీ ఇండియా ప్రోగ్రాం లో భాగంగా విద్యార్థులకు ఐ చెకప్ చేయించడం జరిగింది.స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద గల శ్రీ చైతన్య టెక్నో స్కూల్ లో హెల్తీ ఇండియా ప్రోగ్రాం లో భాగంగా శరత్ మాక్స్ విజన్ ఐ కేర్ హాస్పిటల్ వారు పాఠశాలకు వచ్చి విద్యార్థుల కండ్లను పరీక్షించడం జరిగింది. వారి కంటి లోపాలను గుర్తించి వారికి తగిన సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. అవసరమైన వారికి కంటి అద్దాలు ఇస్తామని కూడా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ , డైరెక్టర్ శ్రీవిద్య , పాఠశాల ప్రిన్సిపాల్ పివిఆర్ మురళీమోహన్ , వైస్ ప్రిన్సిపాల్ నివేదిత , డీన్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఊరికి కీడువచ్చిందంటూ.తరలిన గ్రామ ప్రజలు మొత్తం



**వేములపల్లి సికె న్యూస్ అక్టోబర్ 17:** నల్గొండ జిల్లా వేములపల్లి మండలం సెట్టిపాలెం గ్రామపంచాయతీ పరిధిలో గత కొన్ని రోజుల నుండి గ్రామంలోని ప్రజలు కొంతమంది అనారోగ్యానం చేత, మరి కొంతమంది రోడ్డు ప్రమాదంలో, ఇంకొకరు వయసు అయిపోవడంతో ఇలా ఏదో ఒక రూపంలో గ్రామంలోని ప్రజలు చనిపోతూ ఉండడంతో భయాందోళనకు గురవుతున్న గ్రామంలోని ప్రజలు పలుమార్లు ఊరి పెద్ద మనుషుల దృష్టికి తీసుకు వెళ్లడంతో దీనిపై ఆలోచించిన ఊరి పెద్దలు గత ఐదు రోజుల క్రితం ఊరికి కీడు దాపరించడంతో ఇలా గ్రామంలోని ప్రజలు ఒక్కొక్కరు చనిపోతున్నారని గ్రామంలోని ప్రజలు గురువారం రోజున ప్రతి ఒక్కరూ ఉదయాన్నే పొద్దుపొడవకముందే నిద్రలేచినదే తడువు ఆరుబయట కలాపి చల్లకుండా,పొయ్యి ముట్టించకుండా అందరు కూడా తన పంట పొలాల దగ్గరికి కానీ మరియు ఊరి పొలిమేర అవతల కానీ తరలివెళ్లి అక్కడే వంట వార్పు చేసుకొని తిని రావాలని పెద్ద మనుషులు నిర్ణయించి గ్రామంలో టంక వేయించడంతో గురువారం ఉదయాన్నే ప్రజలు మొత్తం ఊరి అవతలికి తరలి వెళ్లారు. కొంతమంది గ్రామ ప్రజలు కీడు లేదు ఏమి లేదని కొట్టిపారేస్తుండడం గమనార్హం

# కొత్తగూడెం ఏరియా జిఎం కార్యాలయంలో వాల్మీకి జయంతి.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 17,**కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయము నందు శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడకను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఓ టు జిఎం జి.వి. కోటి రెడ్డి మాట్లాడుతూ ఆచార్య శ్రీ వాల్మీకి మహర్షి భారతీయ కవి, రామాయణ రచయిత అని వారిని స్మరించుకోవడం మన బాధ్యత అని అన్నారు.

మన భారతీయ పురాతన రామాయణం గ్రంథం తెలిసిన ప్రతి ఒక్కరికి ఆ కావ్యం రాసిన వాల్మీకి కూడా తెలుసన్నారు. పురాణాల లో వాల్మీకి మొదట బోయవానిగా, దొంగగా జీవించారని, అయితే వాల్మీకి బ్రహ్మపుత్రుడని, సత్యయుగంలో బ్రహ్మ ఆగ్రహానికిలోనై శాపగ్రస్తుడయ్యాడని, ఆ శాపం వలన అతడు పతితుడై, క్రూర కర్మలు చేయుచూ బోయలతో కలిసి పోవడం జరిగింది అని అన్నారు. దాంతో శూద్రులతో కలిసి తిరుగుతూ ఒక బోయ యువతిని పెండ్లాడాడని, ఆ అడవిలోనే ఉంటూ ఆ దారి వెంట పోయే వారిని దోచుకునే వాడని అన్నారు.

ఒక రోజు సప్త ఋషులు వస్తే వారిని దోచుకునేందుకు ప్రయత్నించి కమండలం లాక్కున్నాడాని, అప్పుడు మునులు నీ కుటుంబ పోషణకై నీవు ఇంత పాపము మూటగట్టుకుంటున్నావు. మరి నీవు సంపాదించిన ధనంతోపాటు పాపమూ పంచుకుంటారేమో అడిగిరా, నువ్వు తిరిగి వచ్చే వరకు మేం ఇక్కడే ఉంటాం అన్నారట.

మమ్మల్ని పోషించడం నీ విధి, నీవు ఆర్జించిన పాప పుణ్యాలతో మాకు సంబంధం లేదు అన్న భార్య మాటలు విని వాల్మీకి విరక్తితో వచ్చి ఆ మునులనే తరుణోపాయము అడిగాడు. రామ నామమును ఉపదేశించినారట మునులు. ఆ పలుకు పలకడం కూడా కష్టమైనదట. 'మరా మరా' పలుకుల ప్రవాహంలో 'రామ' నామమే జనించి ధ్వనించినదట.



అలా వాల్మీకి తమసా నదీ తీరమున ఘోరమైన తపస్సు చేశాడట. అప్సరసలైన రంభ, ఊర్వశిలను ఇంద్రుడు పంపించి తపోభంగం చేయ ప్రయత్నించినా దానికి స్పందించకుండా వాల్మీకి కఠోర తపస్సులో ఉండగా అతని శరీరంపై పుట్టలు లేచాయట. చెట్లు మొలిచాయట అంతటి దీక్ష నిష్ఠ తోటి తపస్సు చేశారన్నారు.

అలాగే విష్ణుమూర్తి రామునిగా అవతార మెత్తుతారని నారదుడు విన్నాడట. విన్న విషయం ఎవరికీ చెప్పవద్దని నారాయణుని ఆజ్ఞను మీర లేక చెట్టుకూ చేమలకూ చెప్పుకున్నాడట నారదుడు. అలా చెట్టూ పుట్టకు చెప్పిన కథను వాల్మీకి విన్నాడట.ఆ తర్వాత బ్రహ్మయే వచ్చి 'రామాయణము రచింపుము' అని వాల్మీకితో చెప్పాడనీ అంటారు.

అడవిలోని సీతమ్మను ఆదరించడంలో గానీ, కుశలవలకు నామకరణము చేసి విద్యాబుద్ధులు చెప్పడంలోనూ వాల్మీకి పాత్ర ఉందని అన్నారు. వాల్మీకి రామ కథ రాస్తూ మరో వంక కథలో తనూ ఉండటం ఆసక్తిని గొలుపుతుంది. లవకుశలచే రామాయణ గాధ పాడించిందీ వాల్మీకేనని చెబుతారు.

'వల్మీకం' అంటే 'చీమల పుట్ట'. వల్మీకం నుంచి పునర్జన్మ పొందిన వాడు కావడం వల్ల 'వాల్మీకి' అయినాడు!. 'గజదొంగ'గా జీవిత మొకటయితే మహా ఋషిగా 'మహర్షిగా' దిద్దుకున్న జీవితం మరొకటి! ఆది కావ్యంగా రమణీయ కథా కావ్యంగా 'రామాయణం' చిరస్మరణీయం. అలాంటి రామాయణానికి ఇంటి పేరు వాల్మీకి! అని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జిఎం తో పాటు కొత్తగూడెం ఏరియా ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ వి.మల్లికార్జునరావు, ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్, ఎజిఎం(ఫైనాన్స్) కే హనా సుమలత, డిజిఎం (పర్సనల్) బి. శివ కేశవరావు, డీజీఎం (ఐఈడి) ఎన్.యోహాన్, ఇంచార్జ్ క్వాలిటీ డిపార్ట్మెంట్ మదన్మోహన్ సీనియర్ పిఓ ఎం. మురళి, జి సంఘమిత్ర, జిఎం ఆఫీస్ ఫిట్ సెక్రటరీలు సిహెచ్ సాగర్ మరియు జిఎం కార్యాలయంలోని ఇతర ఉద్యోగులు, అధికారులు పాల్గొన్నారు.

# మినీ టీచర్ల నుండి మెయిన్ టీచర్ గా ప్రమోషన్ పొందిన వారికి పూర్తి జీతం చెల్లించాలి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),అక్టోబర్ 17,**మినీ టీచర్ నుండి మెయిన్ టీచర్ గా ప్రమోషన్ పొందిన అంగన్వాడీ టీచర్లకు పూర్తి జీతం చెల్లించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు భద్రాచలం లో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా సందర్భంగా ప్రాజెక్ట్ సిఐటియు నాయకులు లలిత,సావిత్రి మాట్లాడుతూ మినీ టీచర్ల నుంచి మెయిన్ టీచర్లు గా ప్రమోషన్ ఇచ్చినప్పటికీ ఒక నెల పూర్తి జీతం ఒక నెల సగం జీవితం చెల్లిస్తూ వర్కర్లను తీవ్ర మనోవేదనకు ప్రభుత్వం గురి చేస్తుందని పేర్కొన్నారు. గత ఐదు నెలలుగా సగం జీవితం చెల్లిస్తూ ప్రభుత్వం ప్రమోషన్ పొందిన టీచర్లను మోసగిస్తుందని పేర్కొన్నారు. పోరాడి సాధించుకున్న హక్కుల్ని సైతం ప్రభుత్వం అంగన్వాడీ టీచర్లు హెల్పర్ల కు అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వేతనాలు చెల్లించకుండా అంగన్వాడీ టీచర్లు హెల్పర్ల ను ప్రభుత్వం ఇబ్బందుల పాలుజేస్తుందని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రమ్రోషన్ పొందిన వారందరికీ ప్రతి నెల పూర్తి జీతం చెల్లించాలని సిఐటియు డిమాండ్ చేసింది. గత ఐదు నెలలుగా పెండింగ్ లో ఉంచిన సగం జీతాన్ని కూడా వెంటనే చెల్లించాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు డిమాండ్ చేసింది. సమస్యను పరిష్కారం చేయాలని మంత్రులకు ఎన్నిసార్లు విన్నవించిన ప్రభుత్వం తీరు దున్నపోతు మీద వాన కురిసినట్టే ఉందని విమర్శించారు .ఇప్పటికైనా స్పందించకపోతే సమ్మె చేస్తామని హెచ్చరించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సిడిపిఓ నవ్యశ్రీకి అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ప్రాజెక్ట్ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భద్రాచలం నియోజకవర్గ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్సీ కి వినతి.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 17,**భద్రాచలం నియోజకవర్గంలో నెలకొని ఉన్న సమస్యల ను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ జన సమితి అధ్యక్షులు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం కు భద్రాచలం నియోజకవర్గ తెలంగాణ జన సమితి కోఆర్డినేటర్ లు పూనెం ప్రదీప్ కుమార్, రేపాక రామారావు గుప్తా విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం హైదరాబాదులోని తెలంగాణ జన సమితి కార్యాలయంలో ఎమ్మెల్సీ కోదండ రామ్ ను టి జె ఎస్ పార్టీ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్ రావు ఆధ్వర్యంలో కలిసి వినతిపత్రం అందచేశారు. అనంతరం ఆయన ఎమ్మెల్సీ తో మాట్లాడుతూ ముఖ్యంగా భద్రాచలం నియోజకవర్గం లోని చర్లలో డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని కోరారు. దీంతో ఏజెన్సీ లోని గిరిజన యువత కునాణ్యమైన విద్య అందుతుందని, అంతేకాకుండా వారికి ఆర్థిక భారం కూడా తగ్గుతుందని తెలిపారు. చర్ల మండలంలో ఫైర్ స్టేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే ఆంధ్రాలో విలీనమైన ఐదు గ్రామ పంచాయతీలను తిరిగి భద్రాచలంలో కలిపినట్లయితే భద్రాచలం అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్సీ కి వివరించారు. అదేవిధంగా భద్రాచలం ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో టాయిలెట్లను, వాకింగ్ ట్రాక్ , లైటింగ్, వాల్ హైట్ పెంచే విధంగా ఏర్పాటు చేయాలని విన్నవించారు. ఈ క్రీడా మైదానంలో ఎన్నో గిరిజన క్రీడా పోటీలు నిర్వహిస్తుంటారని, క్రీడల్లో పాల్గొనే విద్యార్థినీ లు టాయిలెట్లు లేక ఇబ్బందులు పడుతున్నారని, ప్రతినిత్యం కొన్ని వందల మంది వాకింగ్



చేస్తుంటారని వారు కూడా ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. చర్ల మండలంలోని గుత్తి కోయలకు ఎస్టీ సర్టిఫికెట్లు ఇవ్వకుండా రెండేళ్లుగా ఇబ్బందులు పెడుతున్నారని ఆ సమస్యను కూడా పరిష్కరించాలని కోరారు. సర్టిఫికెట్లు ఇవ్వక పోవడంతో ఎంతోమంది విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని తెలిపారు. ఈ విషయాలపై స్పందించిన ఎమ్మెల్సీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సమస్యలను వివరించి త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, (సాయి కౌశిక్),అక్టోబర్ 17,** గురువారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ వారి ఆధ్వర్యంలో ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ముఖ్య అతిథిగా పాల్గొని వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలవేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రామాయణం రచించి ప్రపంచానికి తెలియజేసిన ఆదికవి వాల్మీకి మహర్షి అంటూ గుర్తు చేశారు.ప్రపంచం ఉన్నంతవరకు రామాయణం, వాల్మీకి చరిత్ర ఉంటుందని, ఇతిహాసాల్లో మొదటిది రామాయణం,పెద్దది మహాభారతం అని అన్నారు. అలాంటి రామాయణాన్ని రచించినది ఒక బోయ కులానికి చెందిన చోరుడు అయినా వాల్మీకి, ఈయన ఇచ్చిన స్ఫూర్తితో అనేక మంది రచయితలుగా కవులుగా మారారు అని అన్నారు. ఇతిహాసాల్లోని సారాంశాలను ఈ తరం పిల్లలకు అర్థమయ్యే విధంగా తెలియచెప్పే బాధ్యత మనందరి మీద ఉందని అన్నారు. ఇలాంటి గొప్ప వారి చరిత్ర గురించి తెలుసుకోవడం నేటి తరాలకు చాలా అవసరం అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి ఇందిరా, కలెక్టరేట్ పరిపాలన అధికారి రమాదేవి, బీసీ సంఘ నాయకులు మురికి వెంకన్న, భోగా నందకిషోర్, ఉలవల రాములు, గట్టేశం, కోడుమూరు సత్యనారాయణ, గుర్రం శ్రీనివాసరావు, చల్లా శివ, చెప్పా శ్రీనివాస్, చెప్పా వెంకటేశ్వరరావు, గొలుసు శ్రీనివాస్ రావు మరియు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సేఫ్టీ మోకులను అందజేసిన ఆలేరు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య..



**సి కే న్యూస్ యాదగిరిగుట్ట (మధు ) అక్టోబర్ 17..**
యాదాద్రి భువనగిరి జిల్లా
ఆలేరు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న గౌడన్నలకు ప్రమాదవశాత్తు మరణాలు సంభవించకుండా సేఫ్టీ మోకులను అందజేసిన ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య. మరియు బువనగిరి ఎక్సైజ్ సూపర్ ఇండెంట్ సైదులు. ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న డిసిసిబి చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి.ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి. యాదాద్రి మున్సిపల్ చైర్పర్సన్ ఎరుకల సుధా హేమేందర్ గౌడ్. ఆలేరు ఎక్సైస్ సిఐ. మరియు ఎక్సైస్ సీఐలు ఆలేరు ఎక్సైజ్ ఎస్సై ఆలేరు ఎక్సైజ్ సిబ్బంది అదేవిధంగా పెద్ద ఎత్తున పాల్గొన్నా గౌడన్నలు మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మరియు జిల్లా మండల నాయకులు ఆలేరు పట్టణ నాయకులు పాల్గొన్నారు.



# సింగరేణి ప్రధాన కార్యాలయంలో శ్రీ మహర్షి వాల్మీకి జయంతి




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 17,**
సింగరేణి ప్రధాన కార్యాలయం లోని హెచ్ఆర్డి కాన్ఫరెన్స్ హాల్ వద్ద గురువారం మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు నిర్వహించారు. జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్సి పి.సామ్యూల్ సుధాకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డైరక్టర్ (ఈఅండ్ఎం అండ్ ఆపరేషన్స్) డి.సత్యనారాయణ రావు హాజరయ్యారు.
ముందుగా మహర్షి వాల్మీకి చిత్ర పటానికి ముఖ్య అతిథి డైరక్టర్ డి. సత్య నారాయణ రావు, శాఖాధిపతులు, అధికారులు, ఉద్యోగులు పూలమాలతో , పూలతో ఘనం గా నివాళులు అర్పించారు. అనంతరం డైరక్టర్ డి.సత్యనారాయణ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు, సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్, ఆదేశాల మేరకు సింగరేణి వ్యాప్తముగా అన్నీ ఏరియాలలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను జరుపుకోవటం చాలా సంతోషం అని, ప్రతి సంవత్సరం ఆశ్వయుజ పౌర్ణమి రోజున శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను జరుపుకుంటామని తెలిపారు. జీవితం లో మార్పు అనేది సహజం అని బోయ వాడైన రత్నాకరుడు (వాల్మీకి) దారి దోపిడీలు చేసే స్థాయి నుండి రామాయణ ఇతిహాషం రచించి వాల్మీకి మహర్షిగా మార్పు చెందారని, దీనిని స్ఫూర్తి గా తీసుకొని ప్రతి ఒక్కరూ తమలో ఉన్న నైపుణ్యాలను వెలికితీసి, చెడుని వదిలి వ్యక్తి గత జీవితం లో మన వృత్తి లో కూడా అనుకున్న స్థాయికి ఎదగాలని కోరారు. అదే విధముగా మనం కూడా గత ఏడాది ఏవిధముగా మన సంస్థకి నిర్దేశించిన లక్ష్యాలను ఏవిధముగా సాధించామో, ఈ ఏడాది కూడా మన లక్ష్య సాధనకు సమిష్టి కృషిచేసి లక్ష్యాలను సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేట్ సిఎంఓఏఐ అధ్యక్షుడు ఎం.విజయ భాస్కర్ రెడ్డి, బిసి వెల్ఫేర్ అసోసియేషన్ లైజనింగ్ ఆఫీసర్ హరి శంకర్, జిఎం(సిపిపి) ఏ.మనోహర్, జిఎం(హెచ్ఆర్డి) వి.కృష్ణయ్య, జిఎం(ఈఅండ్ఎం) యూజి మైన్స్ వై.రఘు రామి రెడ్డి, జిఎం(వెల్ఫేర్ అండ్ ఆర్సి) పి.సామ్యూల్ సుధాకర్, జిఎం టెక్నికల్ సర్వీస్ సోమయాజులు వి. రామ మూర్తి, జిఎం(ఎఫ్అండ్ఏ) ఎం.సుబ్బా రావు, జిఎం(పర్సనల్) ఈఈ అండ్ సిఎస్ఆర్ బెనెడిక్ట్ నికోలస్, కార్పొరేట్ లోని వివిధ విభాగాల జనరల్ మేనేజర్లు అధికారులు, ఉద్యోగులు, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# అక్బర్ పేట భూంపల్లి మండలంలోని బేగంపేట గ్రామంలో బేబీ అన్విత ను పరామర్శించిన ,

● దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి



**అక్టోబర్ 17 (సీ కే న్యూస్) చేగుంట**
గురువారం నాడు అక్బర్ పేట భూంపల్లి మండలంలోని బేగంపేట గ్రామంలో ఇటీవల మరణించిన అన్నబోయిన మల్లేశం కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అలాగే ఇటీవల కుక్క కాటు ప్రమాదానికి గురైన చిన్నారి అన్విత ఆపరేషన్ చేసుకుని ఇంటికి వచ్చిన సందర్భంగా చిన్నారిని పరామర్శించి వారి కుటుంబ సభ్యులు మనోధైర్యంగా ఉండాలని చెప్పారు. చిన్నారి ఆరోగ్యం పరిస్థితిని గమనించి ఎప్పటికప్పుడు వైద్యులను సంప్రదించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని కుటుంబ సభ్యులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి కోనపురం బాలు యాదవ్, బేగంపేట మాజీ సర్పంచ్ అనసూయ ప్రతాప్, కడవెరుగు రమేష్, ఫిషర్ మెన్ మండల అధ్యక్షుడు అన్నబోయిన చంద్రశేఖర్, టెలికం మాజీ బోర్డు మెంబర్ పాతూరి శ్రీనివాస్ గౌడ్, కడవెరుగు స్వామి, అన్నబోయిన బాల నర్సు, షేర్ పల్లి స్వామి, పంజా బాబు, పంజా మహేందర్, నిజాముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# అడిగిన వెంటనే స్పందించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**సి కే న్యూస్ షాద్ నగర్ : అక్టోబర్ 17** : పర్వతార్ రైతులు అడిగిన వెంటనే స్పందించి సొంత నిధులతో 10%ఎజ% ట్రాన్సఫార్మర్ స్తంబాలు ఫిట్ చేయించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.ఎన్నోరోజుల కళ నెరవేరిందని రైతులు ఆనందం వ్యక్తం చేశారు. రెట్కుతులు ఎమ్మెల్యే శేంకర్ కు కృతజ్ఞతలు తెలిపారు మరియు మాజీ ఎంపీటీసీ మంజుల మల్లేశ్ గౌడ్,మాజీ గ్రామ పంచాయతీ డిప్యూటీ సర్పంచ్ శ్రీని వాస్ రెడ్డీ,రాకేష్ టీ రవి గోపాల్ గౌడ్ గ్రామస్తులు పాల్గొన్నారు..

## బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని డిజిపికి లికిత పూర్వకంగా ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ నాయకులు.

**రాష్ట్ర డిజిపి జితేందర్ ను కలిసిన మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి**



**సి కే న్యూస్ షాద్ నగర్ : అక్టోబర్ 17:** అకారణంగా బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తూ తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి గురువారం రాష్ట్ర డిజిపి జితేందర్ దృష్టికి తీసుకెళ్లారు. బీఆర్ఎస్ నాయకుల బృందంతో కలిసి డిజిపి కి వినతి పత్రం అందజేసి బీఆర్ఎస్ కార్యకర్తల పట్ల పోలీసులు వివరిస్తున్న తీరును వివరించారు. ప్రజాస్వామ్యంలో ప్రజల పక్షాన ప్రతిపక్ష పార్టీలు తమ వాయిస్ ను వినిపించవలసి ఉంటుందని, ప్రతి చిన్న విషయంపై కార్యకర్తలను టార్గెట్ చేస్తూ ఇబ్బందులకు గురి చేయడం సరికాదని ఈ సందర్భంగా పేర్కొన్నారు. శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు ఎమ్మెల్సీ మధుసూదనాచారి, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, సర్పంచుల సంఘం జేఏసీ అధ్యక్షుడు యాదగిరిలతో కలిసి డీజీపీకి వినతి పత్రం అందజేసినట్లు పేర్కొన్నారు.

## జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో శ్రీ వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 17,** ఆదికవి శ్రీ వాల్మీకి మహర్షి జీవిత చరిత్రను మనమందరం ఆదర్శంగా తీసుకోవాలని ఏఆర్ డిఎస్పీ సత్యా నారాయణ అన్నారు.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు గురువారం జిల్లా పోలీస్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు వాల్మీకి మహర్షి జయంతి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఆయన చిత్రపటానికి ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ ఒక సామాన్య వ్యక్తిగా పుట్టి సప్తఋషుల బోధనల ద్వారా మహర్షి వాల్మీకిగా మారి అధ్భుతమైన రామాయణ గ్రంథాన్ని మనకు అందించిన మహనీయుడు వాల్మీకీని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకొని ఆదర్శవంతులుగా జీవించి మంచి పేరు తెచ్చుకోవాలని పేర్కొన్నారు. కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు మహా పురుషులవుతారు అనేదానికి వాల్మీకి మహర్షి జీవిత చరిత్ర నిలువెత్తు నిదర్శనం అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,జిల్లా పోలీస్ కార్యాలయ ఏవో జయరాజు,అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు, హోమ్ గార్డ్స్ ఆర్ఐ నరసింహారావు, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు మరియు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిల్మ్ పోటీలకు ఆహ్వానం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 17,** పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం (ఫ్లాగ్ డే)ను పురస్కరించుకొని జిల్లా పరిధిలో గల ఔత్సహిక ఫోటోగ్రాఫర్ల కు ఫోటోగ్రఫీ మరియు అదేవిధంగా షార్ట్ ఫిల్మ్ కు సంబంధించి తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఒక ప్రకటన లో తెలిపారు.పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా పోలీస్ అమరవీరుల ప్రాణత్యాగాలను స్మరించుకుంటూ ఈ నెల 21 న సంస్మరణ కార్యమాలు నిర్వహించ బడుతాయని, ఈ పోటీలకు విద్యార్థులతో పాటు,యువ ఔత్సాహిక ఫోటో గ్రాఫర్లు ఉత్సహంగా పాల్గొనాలని అన్నారు.ఇందులో భాగంగా పోలీసుల త్యాగాలు,పోలీసు విధుల్లో ప్రతిభను తెలిపే విధంగా ఉండే ఇటీవలి కాలంలో తీసిన (3) ఫోటోలు మరియు తక్కువ నిడివి (3 నిమిషాలు) గల షార్ట్ ఫిలిమ్స్ తీసి రాష్ట్రస్థాయి పోటీల కోసం ఈనెల 20వ తేదీలోపు జిల్లా పోలీస్ కార్యాలయంలో సంబంధిత షార్ట్ ఫిల్మ్ లోడ్ చేసిన పెన్ డ్రైవ్, 10 %ఇ% 8 సైజ్ ఫోటోలను పోలీస్ పిఆర్వోకు అందజేయాలన్నారు.

ఈ పోటీలకు నామినేషన్లు పంపించే ఔత్సహికులు

మూఢనమ్మకాలు, ఇతర సామాజిక రుగ్మతలు

అత్యవసర సమయాల్లో పోలీసుల స్పందన.

ప్రకృతి వైపరిత్యాల్లో పోలీసుల సేవ.

ఇతర సందర్భాల్లో పోలీసుల కీర్తి ప్రతిష్టలు.

సైబర్ నేరాలు ఈవ్టీజింగ్,ర్యాగింగ్.

మత్తు పదార్థాల సేవనం, వాటి అనర్థాలు. అంశాలకు సంబంధించి గత సంవత్సరం 2023 అక్టోబర్ నుండి ప్రస్తుత సంవత్సరం అక్టోబర్ నెల ఇప్పటివరకు తీసిన మూడు ఫోటోలు, షార్ట్ ఫిల్మ్ మాత్రమే పంపించాల్సి వుంటుంది.ఈ నెల 20 వ తారీఖు లోపు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలోని పీ ఆర్ ఓ సెక్షన్ నందు ఇవ్వాల్సి వుంటుందని మరిన్ని వివరాల కోసం 8712682121 నెంబర్ ద్వారా పీఆర్ఓ ను సంప్రదించాలన్నారు. సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం శ్రమించి అసువులు బాసిన పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ నిర్వహిస్తున్న పోటీలకు విద్యార్థులతో పాటు,ఔత్సాహికులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు.

# పెండింగ్ ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులను పరిష్కరించాలి.

**జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 17,**జిల్లాలో గ్రామపంచాయతీ స్థాయిలో పెండింగ్లో ఉన్న ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసి సమావేశ మందిరంలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పై అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్ తో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలోని గ్రామీణ స్థాయిలో ఉన్న ఎల్ ఆర్ ఎస్ క్రమబద్ధీకరణ దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అను గుణంగా తమ పరిధిలోకి వచ్చిన ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులను రోజుకు కనీసం 10 దరఖాస్తులు పూర్తి చేసేలా ప్రణాళిక బద్ధంగా వ్యవహరించాలని ఆదేశించారు. దరఖాస్తుల పరిశీలనలో ప్రభుత్వ భూమి,కోర్టు కేసులు, ఎఫ్ టి ఎల్ పరిధిలో ఉందా? అనే విషయాన్ని తప్పనిసరిగా పరిశీలించాలన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించి భూమి వివరాలు గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రతి దరఖాస్తును పరిశీలించి ఎలాంటి పొరపాట్లు జరగకుండా వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలన్నారు. ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తుల పరిష్కారంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తిన తమ దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, జిల్లాలోని అందరూ తాసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సీలింగ్ ఫ్యాన్స్ మరియు కుర్చీలు గ్రంథాలయం కు వితరణ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),అక్టోబర్ 17,** భద్రాచలం పట్టణంలో ఉన్నటువంటి గ్రంథాలయంలో ఫ్యాన్లు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నటువంటి విషయాన్ని జానీ లైబ్రేరియన్ సోమశేఖర్ కు తెలియజేయగా స్థానిక జీవన్ హాస్పటల్ చల్లగుల్ల నాగేశ్వరరావు రెండు సీలింగ్ ఫ్యాన్లు మరియు రెండు స్టడీ చైర్స్ సీ హెచ్ సంపత్ కుమార్ ఔషధ తనిఖీ అధికారి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వారి చేతుల మీదగా లైబ్రేరియన్ జానీ కి గ్రంథాలయం నందు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సోమశేఖర్ పరిమి భద్రాచలం అధ్యక్షులు రేపాక కేశవ్ మరియు పట్టణ కెమిస్టు పాల్గొన్నారు

## మహర్షి వాల్మీకి గాధ ఎంతో స్ఫూర్తి దాయకం.

**● జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్.**



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 17,**మణుగూరు ఏరియా సింగరేణి కాలరీస్ జనరల్ మేనేజర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆశ్వయుజ ఫుల్ మూన్ డే (పౌర్ణమి) సందర్భంగా గురువారం నాడు మహర్షి వాల్మీకి జయంతి కార్యక్రమం నిర్వహించబడింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ భక్తి భావంతో వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఎక్కడు మారుమూల అడవి ప్రాంతంలో రత్నాకరుడుగా పుట్టి పెరిగిన వాల్మీకి జీవితగాథ ఎంతో స్ఫూర్తిదాయకం. సుదీర్ఘకాలం ఎంతో పట్టుదలతో, తపో దీక్షతో జ్ఞానోదయం పొందిన వాల్మీకి 24 వేల శ్లోకాలు 6 ఖండాలుగా పరమపావనమైన రామాయణాన్ని దేవనాగరి లిపిలో రచించారని, తద్వారా చరిత్రలో సుస్థిర స్థానం పొందగలిగారు. ఇలాంటి మహనీయుల గాథలను నేటి యువతరం స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత వ్యక్తిత్వంతో వ్యక్తిత్వంతో సమాజంలో సుస్థిర స్థానం సంపాదించుకోవాలని జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఎస్ ఓ టు జి ఎం డి శ్యామ్ సుందర్ , ఏజిఎం (సివిల్) వెంకటేశ్వర్లు, ఏరియా ఇంజినీర్ ఆర్. శ్రీనివాస్, డిజిఎం (పర్సనల్) ఎస్ రమేశ్, డిజిఎం (ఫైనాన్స్) ఎం అనురాధా, డిజిఎం (పర్చేస్) శ్రీనివాస మూర్తి, ఏరియా సర్వే అధికారి శైలేందర్ కుమార్, ఏరియా సెక్యూరిటీ అధికారి కే శ్రీనివాస్, పర్యావరణ అధికారి జే శ్రీనివాస్ రావు, సీనియర్ ఎస్టేట్స్ అధికారి బాబుల్ రాజ్ , సీనియర్ పర్సనల్ అధికారులు సింగు శ్రీనివాస్ , వి రామేశ్వర రావు, ఏఐటియూసి నాయకులు శరత్, ఐఎన్టియూసి నాయకులు కుమార్, జిఎం ఆఫీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికుల కు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు అక్టోబర్ 17 సి కె న్యూస్:** కాటమయ్య రక్షణ కవచాలను పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆలేరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం రోజు గౌడన్నలకు సేఫ్టీ మోకులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ గీత కార్మికుల రక్షణకు కాంగ్రెస్ ప్రభుత్వం కాటమయ్య రక్షణ కవచాల కిట్లు గౌడన్నలకు ఉచితంగా పంపిణీ చేస్తుందన్నారు.

గౌడ్ అన్నలు తమ వృత్తిలో భాగంగా తాటి చెట్టు ఎక్కుతున్న క్రమంలో ఆకస్మికంగా జరిగే ప్రమాదాల వలన చాలామంది మరణానికి శాశ్వత అంగవైకల్యానికి గురి అవుతున్న క్రమంలో వాటిని అరికట్టడానికి ప్రస్తుత గవర్నమెంటు గౌడనల భద్రత కోసం ప్రత్యేక దృష్టి సారించి వారి కోసం ప్రత్యేకంగా ఒక కిట్ తయారు చేయించి దానికి గౌడన్నల కులదైవం అయినటువంటి కాటమయ్య పేరు పెట్టి కాటమయ్య రక్షగా ఒక పథకం ద్వారా అందరికీ అఖిట్లను అందజేయనున్నారు.

దీనిని దశలవారీగా ట్రైనింగ్ ఇచ్చి వారికి దశలవారీగా అందజేస్తూ అందరికీ అందే విధంగా ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు.గీత కార్మికుల రక్షణకు ప్రతీ నియోజకవర్గంలో 400 మందికి ప్రభుత్వం ఈ కిట్లు పంపిణీ చేస్తోందన్నారు.ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని.ప్రభుత్వ భూముల్లో ఈత,తాటి చెట్లను పెంచేందుకు సర్కార్ ఆలోచిస్తోందన్నారు. ప్రతీ గీత కార్మికుడికి గుర్తింపు కార్డుతో పాటుగా 50 ఏళ్లు దాటిన గీత కార్మికులకు పింఛన్ లు అందజేస్తామని చెప్పారు.

## 24 గంటలు గడవకముందే దొంగను పట్టుకున్న బూర్గంపాడు ఎస్సై రాజేష్





**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 17,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక గాంధీనగర్ ప్రాంతంలో నివసించే అశోక్ కు సంబంధించిన ట్రాక్టర్ గత రెండు రోజుల క్రితం గుర్తుతెలియని వ్యక్తులు దొంగిలించగా ట్రాక్టర్ యజమాని అశోక్ పలుచోట్ల ట్రాక్టర్ విషయమే గాలించిన ఫలితం లేకపోవడంతో నిన్న రాత్రి 9 గంటలకు బూర్గంపాడు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా 24 గంటలు గడవక ముందే ట్రాక్టర్ దొంగిలించిన దొంగను త్యాగస్యంగా పట్టుకొని ట్రాక్టర్ యజమానికి అప్పజెప్పిన బూర్గంపాడు ఎస్సై రాజేష్

వెంటనే స్పందించి ట్రాక్టర్ దొంగిలించిన దొంగను ట్రాక్టర్ ను అప్పజెప్పినందుకు గాను బూర్గంపాడు ఎస్సైకి, తనకు సహకరించిన పినపాక యువజన నియోజకవర్గ కాంగ్రెస్ కార్యదర్శి రహీమ్ కు కృతజ్ఞతలు తెలియజేసిన అశోక్.

## అంగన్వాడి టీచర్లకు పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలి.




**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,అక్టోబర్ 17,** తెలంగాణ రాష్ట్రంలో మినీ నుండి మెయిన్ అయినా 4,000 మంది అంగన్వాడీ టీచర్లకు ఐదు నెలల పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలని వీరికి పూర్తి వేతనం చెల్లించే విధంగా ఆర్థిక శాఖ ట్రెజరీలో అప్డేట్ చేయాలని వీరికి హెల్పర్లను నియమించడంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు)ప్రాజెక్టు కమిటీ ఆధ్వర్యంలో ప్రాజెక్టు ఆఫీసు ముందు ధర్నా చేసి సిడిపిఓ మంగతార గారికి వినతిపత్రం అందించడం జరిగినది.

తెలంగాణ రాష్ట్రంలో అనేక పోరాటాల ఫలితంగా నాలుగు వేల మంది మినీ అంగన్వాడీ టీచర్స్ ను 2024 జనవరి 1 నుండి మై నంగనవాడి టీచర్లుగా గుర్తిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది దీంతో 4000 మంది అంగన్వాడీ టీచర్లు ఇప్పటికైనా మా బతుకులు బాగుపడ్డాయి అనేటువంటి ఆనందంలో ఉన్నారు వెట్టి చాకిరీ నుండి విముక్తి అయ్యామని పెరిగిన వార్త వేతనం ఆర్థికంగా కుటుంబ అవసరాలకు ఎంతో తోడ్పడుతుందని సంతోషపడ్డారు కానీ రాష్ట్ర ప్రభుత్వం అనుసరించిన విధానం వల్ల వీరికి నిరాశే మిగిలింది. మార్చి ఏప్రిల్ మే జూన్ జూలై ఆగస్టు ఐదు నెలల వేతనాలు పాత పద్ధతిలో సగం వేతనాలే చెల్లించారు ఈ సమస్యను పరిష్కరించాలని అనేకసార్లు అధికారులకు ఐసిడిఎస్ మంత్రి కి వినతి పత్రాలు ఇచ్చిన నేటికీ ఈ సమస్య పరిష్కారం కాలేదు ఎందుకు ఈ సమస్య పరిష్కారం కావడం లేదు కావడం లేదని అధికారులను అడిగితే ఆర్థిక శాఖ ట్రెజరీలో 4,000 మందిని మెయిన్ టీచర్లుగా గుర్తించినట్టు అప్డేట్ కాలేదని అధికారులు చెబుతున్నారు దీంతో ఈ నాలుగు వేల మంది అంగన్వాడీ టీచర్లు తీవ్రమైన మనోవేదనకు గురవుతున్నారు రాష్ట్ర ప్రభుత్వం మమ్మల్ని మెయిన్ టీచ

# భద్రాచలంలో ట్రైబల్ మ్యూజియం ఏర్పాటు చేయాలి.

● జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 17:** శ్రీ సీతారామచంద్ర స్వామి కొలువైయున్న భద్రాచలాని కి దేశ విదేశాల నుండి భక్తులు అధికంగా వస్తున్నందున దేవుని దర్శనం చేసుకొని గిరిజన ఆచార వ్యవహారాలు, సాంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా సిద్ధం చేస్తున్న ట్రైబల్ మ్యూజియంను సందర్శించడానికి తగిన ప్రణాళికలు త్వరితగతిన ఏర్పాట్లు జరుగుతున్నాయని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు.

గురువారం దుమ్ముగూడెం మండలంలోని బొజ్జిగుప్ప నారాయణరావు పేట గ్రామాలలో ట్రైబల్ కల్చర్ కు సంబంధించిన నివాస గృహాలను మరియు పరిసరాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ విదేశాల నుండి స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులు ట్రైబల్ మ్యూజియం సందర్శించు కొని ట్రైబల్ కల్చర్కు సంబంధించిన గిరిజన గ్రామాలను సందర్శించి రాత్రి బస చేయడానికి వారికి ట్రైబల్ కు సంబంధించిన ఏర్పాట్లు మాత్రమే కళ్ళకు కట్టినట్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామంలోని ఇండ్లు పాతకాలం నాటి నిర్మాణము మరియు ఇంటి పరిసరాలు ఇంటికి వేసే రంగులు అన్ని గిరిజన కల్చర్కు సంబంధించినవే ఉపయోగించాలని అన్నారు. ఈ గ్రామాన్ని సందర్శించే టూరిస్టుల కు గిరిజన సంప్రదాయ ప్రకారము ఆహ్వానించడం మరియు రాత్రి బస చేసేటప్పుడు గిరిజన వంటకాలకు సంబంధించిన వంటల నే వారికి రుచి చూపించాలని ఆ విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. టూరిస్టులు వెళ్లి పోయేటప్పుడు గిరిజన సాంప్రదాయ ప్రకారము ఎలా మర్యాద చేస్తారో ఆ విధంగా వారికి సాంప్రదాయానికి సంబంధించిన అంశాలు తెలియజేసి పంపించాలని, వారు పడుకోవడానికి కూర్చోవడానికి తప్పనిసరిగా వెదురుతో తయారు చేసిన మంచాలు కుర్చీలు మంచెలు ఉండాలని, వంటకాలలో దుంప కూరలకు సంబంధించినవి ఆకుకూరలకు సంబంధించినవి అలాగే రాగి జావా జొన్న జావా లాంటి ద్రవపదార్థాలు అందించాలని అన్నారు. పల్లెల లోని సాంప్రదాయాలు గిరిజనుల వేషధారణ పూర్తిస్థాయిలో పాత కాలపుదే ఉండాలని అన్నారు. ఈ గ్రామానికి సందర్శించడానికి వచ్చే యాత్రికులు ఇక్కడి కట్టడాలు మరియు గిరిజన వంటకాలు ఆరగించి తిరిగి వెళ్ళేటప్పుడు సంతోషంగా వెళ్లే విధంగా అతిథి మర్యాదలు చేయాలని ఆ విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. ప్రస్తుతం ఈ రెండు గ్రామాలే కాక పాతకాలపు నిర్మాణం ఉన్న ఇండ్లను గుర్తించి టూరిస్ట్ స్పాట్గా తయారుచేసి యాత్రికులు రోజంతా ట్రైబల్ కల్చర్ గురించి తెలుసుకునే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామని ఆ దిశగా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని పనులు పూర్తి చేయాలని అన్నారు. అనంతరం గిరిజన వంటకాలకు సంబంధించిన రాగిజావ జొన్న జావా ఆరగించారు.

ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం తాసిల్దార్ అశోక్ కుమార్, ఐదు మండలాల తాసిల్దార్ లు, ఎంపీడీ వోలు, ఎంపీ ఓలు, పంచాయతీ సెక్రటరీలు, ఐకెపి ఏపీఎంలు, దుమ్ముగూడెం ఆర్ఐ నరసింహా రావు, ట్రైబల్ మ్యూజియం ఇంచార్జ్ వీరాస్వామి తదితరులు పాల్గొన్నారు.

## వాజేడు మండలం లో జి.పి స్పెషల్ ఆఫీసర్ల నియామకం లో... యం. పి. డి. ఓ, తీరు అప్పుడు అలా! ఇప్పుడు ఇలా!!

**సీకే న్యూస్ వాజేడు మండల ప్రతినిధి: షేక్ రహీమ్:**



గ్రామ పంచాయతీల నిర్వహణకు గాను ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించాల్సిన ప్రత్యేక అధికారుల నియామకంలో వాజేడు మండల అభివృద్ధి అధికారి తీరు చిత్రంగా ఉంది, స్థానిక మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న ఎనిమిది మంది గిజిటెడ్ స్థాయి లెక్చరర్లకు గాను మొదట విడత కేవలం నలుగురికి మాత్రమే ఎటువంటి సీనియారిటీ ప్రాతిపదికలు లేకుండా నియమించటమే కాక, మిగతావారు వారంతట వారే నాట్ విల్లింగ్ అన్నారంటూ ఆధార రహిత జవాబులు చెప్పారు, అది చాలదు అన్నట్టుగా ఇటీవల ఆగస్టులో ఉద్యోగుల బదిలీలో వాజేడు గ్రామపంచాయతీ స్పెషల్ అధికారి ఖాళీని, కళాశాలకు చెందిన ఒక జూనియర్ లెక్చరర్ కు ప్రత్యేక శ్రద్ధతో బాధ్యతలు అప్పగించారు, ఈ సందర్భంగా మిగిలిన ముగ్గురు లెక్చరర్లు మండల అభివృద్ధి అధికారిని వివరణ కోరగా... మీకు కూడా గ్రామపంచాయతీ అధికారులుగా పంచాయతీలను ఎలాట్ చేస్తామని,

మీ వివరాలు పై అధికారులకు పంపిస్తున్నాము అని చెప్పారు, నెల రోజులు దాటిన ఎటువంటి ఉత్తర్వులు రాక పోవడంతో ఉద్యోగులు ఎంపీడీవోను సంప్రదించగా... మీరు లెక్చరర్లు కనుక మీకు వర్క్ లోడ్ ఉంటుంది కాబట్టి మిమ్మల్ని ప్రత్యేక అధికారులుగా నియమించలేము అని సమాధానం ఇచ్చారు, గతంలో నియమించిన లెక్చరర్ లలో హిస్టరీ / సివిక్స్ కలిపి రెండు సంవత్సరాలకు నాలుగు పేపర్లు వెంకటాపురం కళాశాలలో మరొక రెండు పేపర్లు మొత్తం ఆరు ఫిరియడ్లు చెప్పే లెక్చరర్ కు, అదేవిధంగా గణితం బోధించే మరో లెక్చరర్ కు ఆరు పిరియడ్లు బోధించే పరిస్థితి ఉంది అలా అధిక పని ఒత్తిడి ఉన్నవారికి ప్రత్యేక అధికారులుగా నియమించిన సదరు వాజేడు మండల అభివృద్ధి అధికారి, ఈ ముగ్గురు విషయంలో ఎందుకు ఇలా ఏకపక్ష ధోరణితో వ్యవహరిస్తున్నారో

అర్థం కాని పరిస్థితి,

మండలంలో అన్ని విధాల నియమాలు పాటిస్తూ మండల అభివృద్ధికి పాటు పడాల్సిన ఈ అధికారి ఇలా వ్యవహరించడంలో అంతరార్థం ఏమిటి అనేది అందరిని ఆశ్చర్య పరుస్తున్న విషయం, కళ్ళ ముందు కనిపిస్తున్న ఈ నియంతృత్వ ధోరణి గురించి సంబంధింత అధికారులు వెంటనే తగు చర్యలు తీసుకోవాల్సిఉంది.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన దయాకర్ రెడ్డి



**సికె న్యూస్ ప్రతినిధి,బోనకల్ :** మండలంలోని పలు గ్రామాలకు చెందిన సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి చెక్కులను అందించారు. తూటికుంట్ల గ్రామానికి చెందిన ఎం. చిట్టిబాబుకు, ముష్టికుంట్ల గ్రామానికి చెందిన మల్లయ్యకు, రామాపురం గ్రామానికి చెందిన జి. లక్ష్మికి, చిన్నబీరవల్లి గ్రామానికి చెందిన విమలమ్మకు ఈ చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మినేని కృష్ణ, భాగం నాగేశ్వరరావు, సురేష్, రాంబాబు, మురళీ, కృష్ణ, వెంకట్రావు, వెంకటేశ్వర్లు, యోహాను, సతీష్ తదితరులు ఉన్నారు.

## వసుధ ఫౌండేషన్ చేయూత...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),అక్టోబర్ 17,**భద్రాచలం పట్టణంలోని భూపతి రావు కాలనీకి చెందిన ఇమ్మడి సతీష్ కుమారుడు, సంతోష్ (16) ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. ఇటీవల కాలంలో కంటి సంబంధిత వ్యాధితో సంతోష్ బాధపడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న వసుధ ఫౌండేషన్ సభ్యులు శ్రీనివాసరాజు గురువారం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు చేతుల మీదగా 10 వేల రూపాయల చెక్కుని అందజేశారు. అదే విధంగా పట్టణాని కి చెందిన పోలిశెట్టి సురేష్ అనే మరొక వ్యక్తి పూర్తిగా కంటి చూపు కోల్పోవడంతో వసుధ ఫౌండేషన్ సంస్థ 10 వేల రూపాయల చెక్కుని ఎమ్మెల్యే చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు వసుధ ఫౌండేషన్ చైర్మన్ వెంకట రామరాజు కి, ఉమ్మడి ఖమ్మం జిల్లా వసుధ ఫౌండేషన్ బాధ్యులు శ్రీనివాసరాజు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో స్కావెంజర్స్ నియామకాలు



**చేగుంట అక్టోబర్ 17 (సీ కే న్యూస్)**

మెదక్ జిల్లా, చేగుంట మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లో స్కావెంజర్స్ గా పని చేయుటకు ఆసక్తి గల వారిని ఆహ్వానిస్తున్నట్లు ప్రకటించనైనది. ఈ స్కావెంజర్స్ నియామకానికి ఏడవ తరగతి చదివిన మహిళలు ఎవరైనా సరే ఈనెల 21వ తేదీలోపు దరఖాస్తు చేసుకోగలరని స్కూల్ యాజమాన్యం స్పెషల్ ఆఫీసర్ శ్రీవాణి తెలిపారు.

## కొమరం భీమ్ పోరాటం స్ఫూర్తిదాయకం

ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా కొమరం భీమ్ 84వ వర్ధంతి

**సీకే న్యూస్ వాజేడు మండల ప్రతినిధి :షేక్ రహీమ్ :**ఆదివాసీల హక్కుల కోసం జల్ జమీన్ జంగిల్ నినాదంతో నిజాం ప్రభుత్వాన్ని గడగడలాడించిన కొమరం భీమ్ 84వ వర్ధంతి వాజేడు మండల కేంద్రంలో ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం కొమరం భీమ్ విగ్రహానికి తుడుం దెబ్బ జిల్లా కార్యదర్శి సిద్ధబోయిన సర్వేశ్వరరావు, ఆదివాసి సీనియర్ నాయకులు బోధ బోయిన సురేష్, డాక్టర్ కొముర మహేందర్, ఉపాధ్యాయులు బోధ బోయిన శ్రీను, బాలాజీ, పూల మాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆదివాసి హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి సిద్ధబోయిన సర్వేశ్వరరావు మాట్లాడుతూ ఆదివాసీల హక్కుల కోసం పోరాటం చేసి అసువులు బాసిన కొమరం భీమ్ మరణం యావత్ ఆదివాసి జాతికి స్ఫూర్తిదాయకం అని అన్నారు. కొమరం భీం లేకపోతే ఈ ప్రశ్నించే గొంతుకలేదు, పోరాటం చేసే ఉద్యమాలు లేవు,ఎదిరించే సత్తువలేదు, ఇలా ఎన్నో ప్రశ్నలకు సమాధానంగా ఉద్యమాన్ని ఉదృతం చేసి జల్ జమీన్ జంగిల్ అనే నినాదంతో నైజాం సర్కారుపై గెరిల్లా యుద్ధం ప్రకటించి పోరాటం చేసిన ఆదివాసీ యుద్ధ నౌక మన కొమరం భీమ్



అని కొనియాడారు. కొమరం భీమా ఆశయాలను భవిష్యత్ తరాలకు అందజేయాలని, ఇదే స్ఫూర్తితో ప్రతి గ్రామంలో యువతరం నడుం బిగించి ఆదివాసి హక్కులపై పోరాటం చేయాలని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో తల్లడి నాని బాబు, రజనీ, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమమని తరలించిన రేషన్ బియ్యాన్ని రాధిక మిల్క్ కు అప్పగించిన అధికారులు



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) అక్టోబర్ 17:**సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం అల్లిపురం గ్రామ శివారులోని రాధికా రైస్ ఇండస్ట్రీస్ లో అక్రమంగా నిల్వ ఉంచిన సుమారు 250 క్వింటాల రేషన్ బియ్యాన్ని మఠంపల్లి పోలీసులు గతంలో పట్టుకొని కేసు నమోదు చేయగా అదనపు జిల్లా కలెక్టర్ సూర్యాపేట వారి ఉత్తర్వులు మరియు నెంబర్ సిఎస్ఐ /2001/ 201/ 2024 తేదీ 31/7/ 2024 ప్రకారం హైకోర్టు హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు డబ్ల్యూ పి నెంబర్ 20603 ఆఫ్ 2024 తేదీ 31/ 7/ 2024 ప్రకారంగా డిప్యూటీ తాసిల్దార్ పౌరసరఫరాలు హుజూర్నగర్ వారు మఠంపల్లి పోలీస్ స్టేషన్లో నమోదైన క్రిమినల్ కేసు నెంబర్ 149 బై 2024 తేదీ 31/ 7 /2024 నకు సంబంధించిన జప్తు చేయబడిన ప్రజా పంపిణీ బియ్యం 270 కింటాలను శ్రీ బుక్య లక్ష్మణ్ ఇన్చార్జి హుజూర్నగర్ మండల లెవెల్ స్టాప్ పాయింట్ నుండి స్వాధీనం చేసుకొని 07/10/2024 న సోమవారం సాయంత్రం 04 గం లకు అధికారులు రాధిక మిల్ కు అప్పగించడమైనది మిల్లు మేనేజింగ్ పార్ట్నర్ అయిన శ్రీమతి రాధిక వారు అందుబాటులో లేనందున ఆమె భర్త మరియు మిల్లు పార్ట్నర్ అయిన శ్రీ కొమర బోయిన లక్ష్మీనారాయణ (తండ్రి) పెద్ద హనుమంతు నకు అట్టి బియ్యాన్ని స్వాధీన పర్సనయినది.

## లయన్స్ క్లబ్ పటాన్చెరు వారి ఆధ్వర్యంలో నల్తూర్ ఎంపీ యుపిఎస్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ

**సీకే న్యూస్ ప్రతినిధి పటాన్చెరు నియోజకవర్గం**/సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గంలోని నల్తూరు గ్రామపంచాయతీ పరిధిలోఈరోజు లయన్స్ క్లబ్ ఆఫ్ పటాన్చెరు వారి ఆధ్వర్యంలో మాదిరి

జైపాల్ లయన్స్ క్లబ్ ఫౌండర్ మరియు మాజీ జడ్పిటిసి పటాన్చెరు సౌజన్యంతో ఎంపీయుపిఎస్ నల్తూర్ జిన్నారం మండలం సంగారెడ్డి జిల్లా లోని బుక్కినేని వెంకటేశ్వర్లు డిస్టిక్ చైర్మన్ , లయన్ పద్మమోహన్ రెడ్డి ,లయన్ అమరేందర్ రెడ్డి మాజీ అధ్యక్షులు లయన్స్ క్లబ్ పటాన్చెరు సమక్షమున విద్యార్థులకు పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్యక్రమం నిర్వహణ కొరకు పాఠశాల విద్యార్థులందరికీ ప్లేట్స్ పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద బడుగు బలహీన విద్యార్థుల శ్రేయస్సు కొరకు మేము ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని తెలిపారు. అలాగే బి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉపయోగపడే సామాగ్రిని గాని నోట్ బుక్స్ గాని డ్రెస్సులు గాని మా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో



పటాన్చెరు మండలంలో గాక జిన్నారం మండలంలో కూడా విద్యార్థు ఉపయోగపడే కార్యక్రమాన్ని మా లయన్స్ క్లబ్ ద్వారా మేము ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని అలాగే మా ద్వారా పాఠశాలలకు ఉపయోగపడే కార్యక్రమాలన్నీ నిర్వహిస్తామని లయన్స్ క్లబ్ ద్వారా మేము మీకు హామీ ఇస్తున్నాము ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే రాములు, టి శేషు కుమార్, మహమ్మద్ అబ్దుల్లా, దయాకర్ గారు, మహమ్మద్ రఫీ, హేమలత గారు పాల్గొన్నారు.

## వెనుకబడిన నిరుపేదలను ఆదుకోవడమే లక్ష్యం..

● బిల్లుపాడులో దుప్పట్లు పంపిణీ చేసిన మోదుగు బాలకృష్ణ..



**తల్లాడ, అక్టోబర్ 17 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్**

సమాజంలో వెనుకబడిన నిరుపేదలను ఆదుకోవడమే లక్ష్యంగా తమ సంస్థ పనిచేస్తుందని బహుజన సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మోదుగు బాలకృష్ణ అన్నారు. గురువారం తల్లాడ మండలంలోని బిల్లుపాడు గ్రామంలో నిరుపేదలకు, వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ తల్లాడ మండలంలో వెనుకబడిన పేదలకు గుర్తించి వీటిని పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. వీటితో పాటు ఎవరికైనా ఆరోగ్య పరంగా అవసరమైన వారికి మందులు పంపిణీ చేయడంతో పాటు పేదలు ఉంటే ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వైరా మార్కెట్ కమిటీ పగడాల లచ్చిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు సామినేని రామ అప్పారావు, బోనాసి శ్రీను, పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అన్నారుగూడెంలో అయ్యప్ప స్వాముల ఇరుముడిలో పాల్గొన్న డాక్టర్ మట్టా దయానంద్..



**తల్లాడ, అక్టోబర్ 17 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :**తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో గురువారం అయ్యప్ప స్వాములు పడిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ హాజరై అయ్యప్ప స్వాములకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దగ్గుల రఘుపతి రెడ్డి, అన్నారుగూడెం సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు, వడ్డే రామారావు, కొమ్మినేని వెంకటేశ్వరరావు కె.వి, తుమ్మలపల్లి రమేష్ మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, పొన్నం కృష్ణయ్య, గోవిందు సురేష్, పిన్ని హరీష్, ఇండ్ల రంగా, సుంకర నాగేశ్వరావు, సూదా నరసింహ రావు, తోట వెంకటేశ్వర్లు, రాగం వేలాద్రి, రమణ,తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి ఉత్తమ్, భూక్యా మంజి నాయక్ చిత్రపటానికి పాలభిషేకం

- బీటీ రోడ్డుకు 2 కోట్ల 20 లక్షలు మంజూరు చేసిన మంత్రి ఉత్తమ్
- హర్షం వ్యక్తం చేసిన ఆయా గ్రామాల ప్రజలు





**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) అక్టోబర్ 17:** మఠంపల్లి మండలం కామాక్షికుంట తండా నుండి చెన్నాయి పాలెంగ్రామానికి బీటీ రోడ్డు రెండు కోట్ల 20 లక్షలు నిధులను మంజూరు చేసిన శుభ సందర్భాన ఇరు గ్రామ ప్రజలు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గ్రామాల రోడ్ల అద్వాన్న పరిస్థితిని గమనించి మంత్రి దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరు చేయించిన మండల పార్టీ అధ్యక్షులు భూక్యా మంజి నాయక్ ల చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి హర్ష వ్యక్తం చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తులసీరామ్ నాయక్ మాజీ సర్పంచులు బానోతు నాగు నాయక్ భూక్య భరత్ భూక్య నాగు నాయక్ గ్రామ శాఖ అధ్యక్షులుమాలోతుపున్నా నాయక్ మాలోతుజ్యోతి శ్రీను నాయక్ భూక్య రవీందర్ గోవర్ధన్ నాయక్ సిరి హాస్పిటల్ మేనేజ్మెంట్ బానోతు నాగు నాయక్ మాలోతు బజ్జు నాయక్ బానోతు హథిరాం బానోతు నరసింహ శివ ఈశ్వర్ సైది లీల లక్ష్మి సునీత కవిత తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదకు జీవన భృతి కల్పించిన జమాతే ఇస్లామీ హింద్



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య అక్టోబర్ 17:** సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణంలోని ఎన్ఎస్పి క్యాంప్, శ్రీనగర్ కాలనీలో నివాసముంటున్న షేక్ యూసుఫ్ బీ భర్త లేట్ షేక్ అబ్దుల్లా అనారోగ్య కారణం చేత అవస్థలు పడుతున్న ఆమె కుటుంబ పరిస్థితిని వారి ఆర్థిక బాధలను తెలుసుకున్న జమాతే ఇస్లామి హింద్ పట్టణ అధ్యక్షుడు మ్యారేజ్ బ్యూరో మజీద్ భాయ్ జమాతే ఇస్లామి హింద్ సంస్థ జిల్లా ప్రతినిధులతో మాట్లాడి వారి జీవన భృతికై గురువారం ఒక తోపుడు బండితో పాటు హెూటల్ నడుపుకొనుటకు అవసరమగు సామాగ్రిని వారికి అందజేసారు. షేక్ యుసుబి కుటుంబ జీవన భృతి కొరకు జమాతే ఇస్లామీ హిందూ సంస్థ సాయం అందించడం పట్ల స్థానిక ముస్లిం సోదరులు ముస్లిం పెద్దలు సమస్త పట్టణ అధ్యక్షుడు మ్యారేజ్ బ్యూరో మజీద్ భాయ్ ని అభినందించారు. ఇట్టి కార్యక్రమంలో నవాబ్ జాని ఉస్మానియా మజీద్ మౌజన్ మహమ్మద్ సిరాజ్ భాయ్ పాల్గొన్నారు.

## కొమరం భీమ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన పినపాక ఎమ్మెల్యే పాయం



**సి కె న్యూస్, పినపాక నియోజకవర్గం (రాజేష్) అక్టోబర్ 17,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం జానంపేట గ్రామంలో ఆదివాసి ముద్దుబిడ్డ పోరాట సమరయోధుడు కొమరం భీమ్ వర్ధంతి సందర్భంగా భీమ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఆదివాసి జెండాను ఆవిష్కరించిన పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు. ఈ సందర్భంగా పాయం మాట్లాడుతూ.. కొమరం భీం వర్ధంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినటువంటి ఆదివాసి సంఘాల నాయకులకు ఆదివాసి కుటుంబ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఆ మహానుభావుడిని స్మరించుకుంటూ కొమరం భీమ్ కి నివాళులర్పించిన పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమానికి ఆదివాసి సంఘాల నాయకులు, ఆదివాసి కుటుంబ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మహనీయుల జీవిత చరిత్రను భవిష్యత్ తరాలకు అందించాలి.....

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ

**మహర్షి శ్రీ వాల్మీకి జయంతి సందర్భంగా కలెక్టరేట్ లో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అదనపు కలెక్టర్**



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, అక్టోబర్ -17:** ప్రతి సందర్భంలో భవిష్యత్తు తరాలకు మహనీయుల జీవిత చరిత్రను తెలియజేసి వారి ఆశయాల సాధన దిశగా కృషి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు.

గురువారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, ఆదికవి, రామాయణ గ్రంథ రచయిత మహర్షి శ్రీ వాల్మీకి జయంతి సందర్భంగా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం వాల్మీకి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, మహర్షి వాల్మీకి రామాయణ గ్రంథాన్ని రచించి అనేక విలువలను సమాజానికి అందించారని, రామాయణం ద్వారా ఆదర్శ మానవుడికి ఉండవలసిన లక్షణాలు, మానవ సంబంధాలు, విలువలను మహాకవి మనందరికీ బోధించారని, మహాకవి వాల్మీకి జయంతిని అధికారికంగా పండుగ వాతావరణంలో జరుపుకోవడం సంతోషకరమని తెలిపారు.

అనంతరం వక్తలు మహర్షి వాల్మీకి జీవిత విశేషాలను కొనియాడారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి రాజేశ్వరి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి అరుణ, కలెక్టరేట్ వివిధ సెక్షన్ ల సూపరింటెండెంట్ లు, సిబ్బంది, బి.సి. సంఘం నాయకులు జక్కుల వెంకట రమణ, షకీన, వాల్మీకి సంఘం నాయకులు కె. ఉపేందర్ రావు, డి. శ్రీనివాస్ రావు, ఎం. నరసింహా రావు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం నగర అధ్యక్షులు జి. వెంకట రామయ్య, కార్యదర్శి గజవెల్లి లక్ష్మీ వరప్రసాద్, ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగబోయిన పుల్లా రావు, ప్రధాన కార్యదర్శి కేతనబోయిన నాగేశ్వర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# యా దాద్రి ఆలయా నికి భారీగా వీరాళం



**సి కె న్యూస్ యాదగిరిగుట్ట (మధు) అక్టోబర్ 17:** యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయ దివ్య విమాన గోపురమునకు బంగారు తాపడం నిమిత్రం గురువారం కంకర్ సుద్వీర్ రెడ్డి హైదరాబా ద్ వారు రూ.10,00,116/- చెక్కును కార్యనిర్వహణాధికారి భాస్కర్ రావుకి అందజేశారు. ముందుగా స్వామి వారిని దర్శించుకున్నారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి వేద ఆశీర్వచనం తీర్ధ ప్రసాదాలు అందజేశారు.

# కాంస్య కార్మిక చిహ్నాలను ఏర్పాటు చేసి కార్మిక అత్మ గౌరవంతో పాటు ఏరియా ఔనత్యాన్ని పెంపొందించాలి.

యస్ ఓ టూ శ్యామ్ సుందర్ కు వినతి పత్రాన్ని అందించిన టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి

**సి కే న్యూస్, పినపాక నియోజకవర్గం (రాజేష్) అక్టోబర్ 17,** కార్మిక ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచే సింగరేణి కార్మికుల చిహ్నాలు కాంస్య విగ్రహాల రూపంలో ప్రతిష్టించి ఏరియా ఔనత్యాన్ని మరింత పెంపొందించాలని ఏరియా టి బి జి కె యస్ వైస్ ప్రసిడెంట్ నాగెల్లి తెలియచేశారు. ఈ సందర్భంగా యస్ ఓ టూ జి యం శ్యామ్ సుందర్ కు అయన వినతి పత్రాన్ని అందించారు. పీవీ కాలనీ క్వార్టర్ నిర్మాణం జరిగిన సమయంలో కూనవరం రైల్వే గేట్ పక్కకి కార్మిక రూపాలతో ఉండే చిహ్నాలను నెలకొల్పిన యాజమాన్యం ఆ చిహ్నాల పై సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్ల విగ్రహాలు పూర్తిగా ధ్వంసం అయ్యాయని తెలిపారు. యాజమాన్యం నిర్దేశించిన లక్ష్యాలను కార్మిక వర్గం సమిష్టి కృషి ద్వారా ఎప్పటికప్పుడు సాధిస్తూ ఏరియాకు కోట్లాది రూపాయలు లాభాలు సాధించిపెడుతూ ఏరియా ఖ్యాతిని దశ దిశల వ్యాపింప చేయడం జరుగుతుందని అలాంటి ఆదర్శవంతమైన ఏరియాలోనే సింగరేణి కార్మిక కొత్త చిహ్నాల ఏర్పాటు లేకపోవడం బాధాకరమని తెలిపారు. సి టైప్, రైల్వే స్టేషన్ కు వెళ్ళే జంక్షన్ తో పాటు భద్రాద్రి స్టేడియంలో కూడా తట్ట చెమ్మస్ తో కూడిన సింగరేణి కార్మిక కాంస్య చిహ్నాలు రెండు ప్రదేశాలలో ఏర్పాటు చేయాలని కోరారు. ఈ చిహ్నాల ఏర్పాటు కార్మికుల్లో మరింత రెట్టింపు ఉత్సాహం నింపడమే కాకుండా పని పట్ల



మరింత భాధ్యత పెరుగుతుందని సంస్థ ప్రగతి కి, కార్మిక ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తాయని తెలిపారు. ప్రతి ఏటా డిశంబర్ నెలలో ఏరియా నందు అంగరంగ వైభవంగా సింగరేణి ఆవిర్భావ దినోత్సవాలు వేడుకలను యాజమాన్యం పండుగ లాగా నిర్వహించడం జరుగుతుందని సింగరేణి ఆవిర్భావ దినోత్సవం నాటికి కార్మిక విగ్రహాల చిహ్నాలు ఏర్పాటు చేయడం ఏరియాకు మరింత శోభాయమానం తెచ్చిపెడుతుందని ఈ అంశంలో యాజమాన్యం సానుకూలమైన నిర్ణయం తీసుకోవాలని వినతి పత్రం రూపంలో యాజమాన్యాన్ని కోరారు

# యువత చెడు వ్యసనాలకు మత్తుపదార్థాలకు బానిస కావొద్దు:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.



**సికే న్యూస్ యాదగిరిగుట్ట ( మధు ), అక్టోబర్ 17**

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి కలెక్టర్ కార్యాలయ ప్రాంగణానికి చేరుకున్న సీఎం కప్ టర్చ్ ర్యాలీ ని గురువారం రోజు ఉదయం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య. ప్రారంభించారు.ఈ ర్యాలీ కలెక్టర్ కార్యాలయం నుండి భువనగిరి కోట వరకు నిర్వహించారు.ముందుగా కలెక్టర్ కార్యాలయం వద్ద కాగడ వెలిగించి జెండా ఊపి ఈ ర్యాలీ ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా.ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య. మాట్లాడుతూ

పల్లెల నుంచి ప్రతిభ ఉన్న క్రీడాకారులను వెలికితీయడానికి సీఎం కప్ చక్కటి వేదిక అన్నారు.జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లో ఉండే క్రీడాకారుల ప్రతిభను గుర్తించి వారిని రాష్ట్ర, జాతీయ, ప్రపంచ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దే ప్రయత్నమే సీఎం కప్ ఉద్దేశమన్నారు.

రాష్ట్రంలోని యువత చెడు వ్యసనాలకు, మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా, క్రీడల వైపు మొగ్గు చూపాలి అనే ఒక ఉద్దేశంతో మన రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి. సీఎం %ఎబజూ% 2024 టార్చ్ రిలే ర్యాలీని అక్టోబర్ 3 నాడు ఎల్బీ స్టేడియంలో ప్రారంభించాన్నారు.

గ్రామీణ స్థాయి నుండి మండల ,జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు ఈ క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.గ్రామీణ యువతలో మెరికలంటి క్రీడాకారులను వెలికి తీసి వారికి మంచి సౌకర్యాలు కల్పించి, మంచి భవిష్యత్తు ఇవ్వాలని ఉద్దేశంతో ఈ క్రీడలను ప్రారంభించడం జరుగుతుందన్నారు.

యువత క్రీడలలో పాల్గొనడం వల్ల శారీరకంగా దృఢంగా ఉండడమే కాకుండా,మానసికంగా కూడా ఆరోగ్యంగా ఉంటారన్నారు.పదేళ్ల పాటు అధికారంలో ఉన్న గత ప్రభుత్వం క్రీడా రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు.

రేవంత్ రెడ్డి. ప్రజాపాలన ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేసిందన్నారు. విద్యార్థులు చదువులతో పాటు..క్రీడల్లో రాణించాలని పిలుపునిచ్చారు.సీఎం కప్ పట్ల విస్తృతంగా చైతన్యం కలిగించి పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుంచి క్రీడాకారులు పాల్గొనేలా చూడాలన్నారు.

# ఐద్వారాస మహాసభలను జయప్రదం చేయాలి

సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి




**సి కే న్యూస్ బూర్గంపహాడ్, (సౌకత్) అక్టోబర్ 17,** ఐద్వా రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని బూర్గంపాడు మండల కమిటీ సమావేశం సారపాక సిపిఎం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబి నర్సారెడ్డి పాల్గొని అక్టోబర్ 21న జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. బూర్గంపాడు మండలం నుండి వందలాది మంది మహిళలు కదిలి రావాలన్నారు.

కొత్తగూడెం పట్టణంలో 21, 22, 23న జరుగుతున్న మహాసభలో సామాజిక రంగాల్లో మహిళల సమానత కోసం ఐద్వా కృషి చేస్తుంది ధరలు పెరుగుదల నిరుద్యోగం మధ్యపాన నియంత్రణ తదితర సమస్యలపై పోరాడుతుంది మహిళా సంఘలు

మహిళలకు 33% రిజర్వేషన్లు అమలు కోసం ఉద్యమిస్తున్నారు రాష్ట్రంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్తు పోరాటాలకు మహిళలను సిద్ధం చేయటం కోసం రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తున్న సందర్భంగా బూర్గంపాడు మండలం నుండి మహిళలు వందలాదిమంది కదిలి కొత్తగూడెం పట్టణంలో జరుగుతున్న బహిరంగ సభకి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు, భద్రాచలం టౌన్ కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు, పాపినేని సరోజన

షేక్ అబిదా, కనకం వెంకటేశ్వర్లు, గుంటుక కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్బిఐ కోటి రూపాయల బీమా చెక్కు అందజేత



**సి కె న్యూస్ మంథని ఇంచార్జ్ జ్యోతి కుమార్ కన్నూరి అక్టోబర్ 17:** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం ఆర్ జి 3 ఏరియా జనరల్ మేనేజర్ ఆఫీస్ లో గురువారం సాయంత్రం సింగరేణి గని ప్రమాదంలో మరణించినటువంటి ఉప్పుల వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులైన ఉప్పుల సరోజనకి కోటి రూపాయల ప్రమాద బీమా చెక్కును ఆర్ జి 3 జనరల్ మేనేజర్ , సుధాకర్ రావు, ఎస్బిఐ రీజనల్ మేనేజర్ రవీందర్ కుమార్ సింగ్, ఎస్బిఐ సెంటనరీ కాలనీ బ్రాంచ్ మేనేజర్ కొక్కుల రవీంద్ర మరియు ఎస్ సి సి ఎల్ కార్మిక నాయకుల చేతుల మీదుగా కోటి రూపాయల ప్రమాద బీమా చెక్కును అందజేయడం జరిగింది. సింగరేణి కార్మికులు తమ యొక్క బ్యాంకు ఖాతాను కార్పొరేట్ శాలరీ అకౌంట్ గా మార్చుకున్న వారికి ప్రమాదం జరిగి మరణించినట్లయితే కోటి రూపాయల ఎస్బిఐ బీమా సౌకర్యం సింగరేణి కార్మికులకు ఉచితంగా కల్పిస్తుందని వారు తెలియపరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో సింగరేణి కార్మిక నాయకులు, బ్యాంకు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# ముఖ్యమంత్రిని కలిసిన వైరా ఎమ్మెల్యే మలోత్ రాందాస్ నాయక్.








**సీ కే న్యూస్ ప్రతినిధి ( సైదులు ) వైరా నియోజకవర్గం అక్టోబర్ 17:**హైదరాబాద్ లో తెలంగాణ అంబేద్కర్ సచివాలయంలో ముఖ్యమంత్రి ఎనుమల రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే మలోత్ రాందాస్ నాయక్. నియోజకవర్గానికి అధిక నిధులు కేటాయించాలని సంబంధిత సమస్యలు గురించి సవివరంగా వివరించినారు. సింగరేణి మండలానికి సింగరేణి నుంచి రావాల్సిన నిధులను వెంటనే విడుదల చేయాలని, సింగరేణి మండలంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు గురించి మండలంలో గ్రామాలకు మౌలిక వసతులు కల్పించాలని అదేవిధంగా రాజీవ్ గాంధీ కెనాల్ (సీతారామ ప్రాజెక్ట్) భూములు ఇచ్చిన రైతులకు ఇవ్వాల్సిన నష్టపరిహారం త్వరగా ఇప్పించాలని కోరారు. దానికి ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందిస్తూ ఎమ్మెల్యే మలోత్ రాందాస్ నాయక్ భుజం తట్టి త్వరలోనే పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చినారు.

# శివాజీ విగ్రహ ఆవిష్కరణ చేసిన బిజెపి రాష్ట్ర నాయకులు ఎంపీ ఈటెల రాజేందర్

**పాల్గొన్న రాష్ట్ర బిజెపి మహిళ వైస్ ప్రెసిడెంట్ బానోత్ విజయ లక్ష్మి**

**సి కె న్యూస్ ప్రతినిధి:**భారత ప్రజలు ఆరాధించే మహనీయుడు చత్రపతి శివాజీ. వారి విగ్రహాన్ని ఈ గడ్డమీద ఆవిష్కరించినందుకు గర్వంగా ఉంది, ఈ విగ్రహ ఏర్పాటుకు కృషి చేసిన వారందరికీ పేరుపేరునా ధన్యవాదములు తెలిపారు.
కులం, మతం, పార్టీ, జెండా తేడా లేకుండా ఆడబిడ్డలు బతుకమ్మలు ఎత్తుకొని వచ్చి స్వాగతం పలికినందుకు పేరుపేరునా ధన్యవాదములు. ఈ కార్యక్రమం లో నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.







# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటాం..

● రాష్ట్ర మంత్రి డా.డోల బాల వీరాంజనేయ స్వామి వెల్లడి.



**ఒంగోలు సికే న్యూస్** :ప్రజల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధన్యతను ఇస్తూ
ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా.డోలా బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు.గురువారం మంత్రి డా.డోలా బాల వీరాంజనేయ స్వామి,జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా, ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్దన్ రావు, నగర మేయర్ గంగాడ సుజాత, పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డా.నూకసాని బాలాజీ లతో కలసి ఒంగోలులోని రిమ్స్ ను సందర్శించి రోగులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ఓపి గదులను,అత్యవసర సేవా విభాగంను,ఫిజియోథెరిపి యూనిట్ ను,బ్లడ్ కలెక్షన్ యూనిట్ ను, ఎన్టిఆర్ వైద్య సేవల కౌంటర్ ను, కాన్పులు, పిల్లల వార్డులను తదితర విభాగాలను క్షుణ్ణంగా పరిశీలించి ఆస్పత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలు,సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు.ఆసుపత్రి నిర్వహణ పై వైద్యులు ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని మంత్రి,వైద్యులను ఆదేశించారు.ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవల వివరాలను రోగులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ గురువారం జిల్లా కలెక్టర్ స్థానిక శాసన సభ్యులతో కలసి రిమ్స్ ను సందర్శించడం జరిగిందని,సిబ్బందిలో కొంత అలసత్వం,పారిశుద్ధ్యంలో కొంత మేర లోపాలతో పాటు వీధుల నిర్వహణలో సిబ్బంది మధ్య సమన్వయ లోపం కూడా గుర్తించడం జరిగిందన్నారు.ఈ లోపాలను సరిదిద్దుకొనుటకు కొన్ని సూచనలు కూడా చేయడం జరిగిందన్నారు.ప్రకాశం జిల్లాలో ప్రధానమైన ఈ ఆసుపత్రి కి దూర ప్రాంతాల నుండి కూడా ప్రజలు వచ్చి వైద్య సేవలు పొందుతున్నారన్నారు.వైద్య సేవలు కూడా కొంత సంతృప్తిగా వున్నాయన్నారు.వార్డుల్లో వున్న లోపాలను పై స్థాయి అధికారులకు తెలియచేయడంలో సమన్వయ లోపం వుందన్నారు.రిమ్స్ లో రోగులకు అవసరమైన రేర్ గ్రూపు లకు ప్రవేట్ బ్లడ్ బ్యాంక్ ల నుండి సేకరించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.ఆసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేలా అన్నీ చర్యలు తీసుకునేలా ఆసుపత్రి సూపరింటెండెంట్ కు,వైద్యులకు అవసరమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు.లోపాలను సరిదిద్దుకుంటూ మెరుగైన వైద్య సేవలు అందించేలా అన్నీ చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రి తెలిపారు.జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ రిమ్స్ లో ఓ.పి పెరిగేలా,మెరుగైన వైద్య సేవలు అందించేలా అవసరమైన చర్యలు తీసుకోవడం జరుతుందన్నారు.ఈ రోజు గైనిక్ వార్డులను,కొన్ని విభాగాలను పరిశీలించడం జరిగింది.వైద్య సేవలు అందించడంలో సంతృప్తి గా వున్నప్పటికినీ,శానిటేషన్ సెక్యూరిటీ విషయాలో కొన్ని పిర్యాదులు రావడం జరిగిందని,వీటిని సరి చేయుటకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత సుపరింటెండెంట్ కు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. రిమ్స్ లో చికిత్స పొందుతున్న రోగులకు అవసరమైన బ్లడ్ ను ప్రవేట్ బ్లడ్ బ్యాంకు ల నుండి పొందేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో వైద్యాధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకొనేలా ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు.మంత్రి వెంట ఆసుపత్రి సుపరింటెండెంట్ డా.దుర్గాదేవి,డిప్యూటీ సూపరింటెండెంట్స్ ఆసుపత్రి వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసి హక్కులు స్వయంపాలన కల్పించినప్పుడే కొమరం భీమ్ కు ఘన నివాళి

**ఆదివాసి జేఏసీ నాయకుడు సోడె రవికుమార్ దొర**



**సి కె న్యూస్, పినపాక నియోజకవర్గం, (రాజేష్) అక్టోబర్17,**భారత స్వాతంత్రానికి పూర్వం ఉన్నటువంటి గిరిజన పోరాట యోధులు కొమరం భీమ్ యొక్క ప్రస్థానం ప్రత్యేకమైనదని, కొమరం భీమ్ యొక్క పోరాట స్ఫూర్తితో ప్రస్తుతం ఉన్నటువంటి ఆదివాసి సమాజం వారి యొక్క స్వయం పాలన కొరకు బలమైనటువంటి పోరాటాలను ఉద్యమాలను రూపొందించుకోవాల్సిన అవసరం ఉందని ఆదివాసి జేఏసీ మండల అధ్యక్షులు సోడా రవికుమార్ దొర అన్నారు. మణుగూరు మండలం నందు ఆదివాసి జేఏసీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించి, కొమరం భీం విగ్రహానికి పూలమాలలు వేసి 84 వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసి జేఏసి నాయకుడు సోడె రవికుమార్ దొర, పూనెం రమేష్, ఇర్పా రవికుమార్ దొర, జోగ సురేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ, కొమరం భీమ్ ను పోరాట యోధునిగ గుర్తించారు తప్ప, ఆదివాసుల జీవితాల్లో పెద్దగా వచ్చిన మార్పు ఏమీ లేదని, కొమరం భీమ్ ఏదైతే మా ఊర్లో మా రాజ్యం కావాలని, జల్, జంగిల్, జమీన్, హక్కులు కోరుకున్నారో వాటిపై హక్కులు కల్పించాల్సిన ప్రభుత్వాలు, అందుకు విరుద్ధంగా ఆదివాసుల హక్కులకు, ఉద్యోగం, ఉపాధి, అవకాశాలు దూరం చేస్తూ, షెడ్యూల్ ప్రాంతంలో దోపిడీని ప్రేరేపిస్తున్నాయని, కేవలం ప్రభుత్వ ఖజానాకు ఆదివాసి వనరులు ఉపయోగపడుతున్నాయి తప్ప, వాటి ద్వారా ఆదివాసీల అభివృద్ధి శూన్యం అని అన్నారు. ఆదివాసుల సంస్కృతి సాంప్రదాయాలు కాపాడుటల్లో ఎలాంటి రక్షణ చర్యలు తీసుకోకపోవడం, గిరిజనేతరుల యొక్క అనాగరిక ప్రాచ్యాత సంస్కృతి, ఆదివాసి సాంప్రదాయాల పైన ఆదివాసి యువత పైన దాడి చేస్తున్నాయని, రానున్న కాలంలో ఆదివాసి సాంప్రదాయాలు కనుమరుగు అయ్యే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. నేడు వివిధ మతాల, కులాల, పండుగలకు సెలవు ప్రకటించి నిధులు కేటాయించి ఘనంగా నిర్వహిస్తున్న ప్రభుత్వం, కొమరం భీమ్ నీ పూర్తిగా విస్మరించాయని, ఆదివాసి ఆచారాలలో జయంతి ,వర్ధంతి, కార్యక్రమాలు గ్రామ పెద్దల సమక్షంలో సాంప్రదాయబద్ధంగా ప్రత్యేక పద్ధతిలో జరుగుతాయని విషయం జగమెరిగిన సత్యం. కానీ నేడు కొమరం భీమ్ వర్ధంతికి ఎలాంటి సెలవు అధికారికంగా ప్రకటించకపోవడం, వర్ధంతి కార్యక్రమం కేవలం జోడేఘాట్కే ప్రాంతానికి మాత్రమే పరిమితం చేస్తూ ప్రభుత్వం దుర్మార్గపు చర్యలకు పాల్పడుతుందని అన్నారు. కనీసం ఆదివాసి ప్రజా ప్రతినిధులు అది కారికంగా వేడుకలు నిర్వహించడం, సెలవు ప్రకటించడం పట్ల కూడా మాట్లాడడం లేదని అన్నారు. నేడు దేశవ్యాప్తంగా కొమరం భీమ్ యొక్క పోరాటాన్ని, ఆయన ఆదివాసి జీవితంలో రగిలించిన స్ఫూర్తిని గొప్పగా కొనియాడుతుంటే, రాష్ట్ర ప్రభుత్వం తూతు మంత్రంగా నిర్వహిస్తూ ,నిధులు విడుదల చేయట్లేదు అన్నారు. కొమరం భీమ్ పోరాట స్ఫూర్తితో భూ బదలాయింపు చట్టం, పిసా చట్టం, అటవీ హక్కుల చట్టం, వచ్చినప్పటికీ ప్రభుత్వాలు వాటిని అమలుపరచకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో పాటు, ఆదివాసుల స్వయం పాలన కొరకు గ్రామస్థాయిలో ఉన్నటువంటి గ్రామ సభలకు నిధులు విడుదల చేయడం లేదని, పీసా గ్రామసభ చేసిన తీర్మానాల పై చర్యలు తీసుకపోవడం పట్ల, పూర్తి నిర్లక్ష్యంగా కనిపిస్తుందని, ఆదివాసి యొక్క మనుగడకు వారి స్వయం పాలనకి దూరం చేస్తున్నారు అని అన్నారు. కొమరం భీమ్ మరణించి నేటికీ 84 సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసి జీవన విధానం సంస్కృతి సాంప్రదాయాలు ఏమిటి అనేటువంటి ఒక సరైనటువంటి నివేదికను రూపొందించడం, అధ్యాయం కూడా చేయడం లేదని, ఆదివాసి సంస్కృతి, సాంప్రదాయాలు, ప్రత్యేకమైనవి అని వారు అన్నారు. షెడ్యూల్ ప్రాంతంలో ఆదివాసులకి కేటాయించిన రిజర్వేషన్లు, ఉద్యోగాలు, పదవులు, ప్రత్యేకమైనవి అని ఇట్టి విషయాలను న్యాయస్థానాల వద్ద, అధికారుల వద్ద విఫలంగా తెలియజేయడంలో అధికారులు, ప్రభుత్వాలు సరైన వివరణ తెలియజేయకపోవడం వల్ల, నేడు ఆదివాసి ఉద్యోగాలు, ఉనికిని కోల్పోయే ఎటువంటి పరిస్థితి ఏర్పడిందని, కావున ప్రభుత్వం ఇప్పటికైనా, ఆదివాసుల రక్షణ గురించి ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలని కోరారు. లేని యెడల ప్రభుత్వం యొక్క విధానాల వల్ల షెడ్యూల్ ప్రాంతంలో అశాంతియుత వాతావరణం నెలకొల్పే పరిస్థితి ఉందని, షెడ్యూల్ ప్రాంతంలో వలసల నివారణకు, అక్రమ నిర్మాణాల నివారణ విషయంలో, ప్రభుత్వం బాధ్యతగా తొలగించాల్సిన అవసరం ఉందని వారు తెలిపారు. లేని ఎడల ఆదివాసులు అందరూ ఐక్యంగా ఏజెన్సీ ఉద్యమానికి సిద్ధం కావాల్సి వస్తుందని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి నాయకులు పోడియం బాలరాజు, ఆదివాసీ సేన రాష్ట్ర నాయకులు వజ్జ జ్యోతి బస్, శ్యామ్, తాటి వెంకటేశ్వర్లు, తాటి ఆంజనేయులు, ఏనిక బాలకృష్ణ, కాటిబోయిన నరసింహారావు, కారం నరసింహారావు, సోడె కళ్యాణ్ కుమార్, బడే సునీల్, గొగ్గె ప్రశాంత్, జోగ రాజేశ్వరి, సోడే అరుణ, కుంజ యశోద, ఇతరులు పాల్గొన్నారు.